ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
మంగళవారం 19-05-2026 పేజీలు : 16

## మా గోడు పట్టించుకోరా..

### గోపాల మిత్రుల ఆవేదన

**మూడు నెలలుగా అందని వేతనాలు**
**-ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు**

16 పేజీలో...

## త్వరలో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేస్తాం

**- మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య**

కాటారం, మే 18 (విజన్ ఆంధ్ర) : కాటారం మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో త్వరలో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం చేపడతామని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య తెలిపారు. కాటారం వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులకు కల్పించే మౌలిక సదుపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. సోమవారం చైర్ పర్సన్ పంతకానీ తిరుమల అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. మార్కెట్ అభివృద్ధికి, రైతులకు కల్పించే మౌలిక సదుపాయాల కల్పనపై పలు నిర్ణయాలు



16 పేజీలో...

## మర్పల్లి సహకార సంఘానికి ఎస్సీ రిజర్వేషన్?




2 పేజీలో...

## మహిళ పై అసభ్య ప్రవర్తన వ్యక్తిపై కేసు నమోదు

బోడుప్పల్, మే 18( విజన్ ఆంధ్ర): అపార్ట్మెంట్ లో పని చేసే మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తి పై కేసు నమోదైన సంఘటన మేడిపల్లి పీఎస్ పరిధిలో జరిగింది. మేడిపల్లి సీఐ చింత శంకరయ్య తెలిపిన వివరాల ప్రకారం బోడుప్పల్ సర్కిల్ లోని శ్రీ సాయి నెస్ట్ అపార్ట్మెంట్ లో వాచ్ ఉమన్ గా పనిచేసే మహిళ స్నానం చేస్తుండగా అదే అపార్ట్మెంట్ లో ఉండే ఉమా మహేష్ అనే వ్యక్తి బాత్ రూంలోకి తొంగిచూస్తుండగా సదరు మహిళ అత్త అరవడంతో అక్కడి నుండి పారిపోయాడు. అనంతరం జరిగిన విషయంపై అపార్ట్మెంట్ వాసులకు తెలుపగా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం మేడిపల్లి పీఎస్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు జరుపుతున్నామని తెలిపారు. అదే వ్యక్తిపై గత నెల రోజుల క్రితమే అపార్ట్మెంట్ లో నివాసం ఉండే మహిళలు అసభ్యంగా ప్రవర్తించాడని పేర్కొంటూ ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

## మే 20న దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్

**- మల్హర్ మండల డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్ కమిటీ**



6 లో...

## తాడిచర్లలో విషాదం



వడదెబ్బతో మహిళ దుర్మరణం

8 పేజీలో...

## రైల్వే ట్రాక్ దాటితేనే పొలం..

### సిరిపురం రైతుల దుస్థితి

2 లో...

### ఉచిత దంత వైద్య శిబిరానికి

# అనూహ్య స్పందన

**– శిబిరంలో వంద మందికి దంతవైద్య పరీక్షలు**




నవీపేట్, మే 18 (విజన్ ఆంధ్ర) : నవీపేట్ మండలం జన్నెపల్లి గ్రామంలో కోశాలేంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. గ్రామ సర్పంచ్ ఎం. గంగాధర్, ఉప సర్పంచ్ వీరేందర్‌రావు, కార్యదర్శి బి. కవిత పాల్గొన్నారు. కోశాలేంద్ర ఫౌండేషన్ నుండి అనీల్, అజయ్, భరత్ కుమార్, కార్తీకేయ, అదే విధంగా పీపుల్ డెంటల్ క్లినిక్ నిజామాబాద్ నుండి డాక్టర్ కె.మనిష్ రావు, తెలంగాణ డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్ దంతవైద్య బృందం బి.మనిదీప్, కె. ప్రసున పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు 96 మందికి పైగా పేషంట్లు పాల్గొని, ఉచితంగా దంత పరీక్షలు చేయించుకున్నారు. మెడికల్ సిబ్బంది ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందించారు. మెరుగైన చికిత్స కోసం సూచనలు, సలహాలు ఇచ్చారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజల నుండి విశేష స్పందన లభించిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా టాపర్ కు ఆర్థిక సహాయం-జడల యషిల్ గౌడ్

భువనగిరి మే 17(విజన్ ఆంధ్ర): విజ్ఞాన్ విద్యార్థికి 1లక్ష రూపాయలు నగదు ఆర్థిక సహాయంను జె వై జి ఫౌండేషన్ చైర్మన్ అందించినారు.ఇటీవల విడుదల అయిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా టాప్ ర్యాంకు భువనగిరి పట్టణంలోని విజ్ఞాన్ హై స్కూల్ విద్యార్థి సారా సాయి మాధవ్ 581/600 సాధించారు. వారి ఉన్నత చదువుల కొరకు యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన జడల యషిల్ గౌడ్ (జె వై జి )ఫౌండేషన్ చైర్మన్ జడల యషిల్ గౌడ్ ఇంటర్మీడియట్ చదువుకై పూర్తి బాధ్యత తీసుకున్నట్లు మరియు ముందస్తుగా నగదు 1లక్ష రూ ఆర్థిక సహాయం జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ చేతుల మీదుగా వారి తండ్రి సారా మల్లేశం గౌడ్ కి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారి భవిష్యత్తు చదువులకై పూర్తి సహాయ సహకారాలు అందజేస్తానని భవిష్యత్తులో మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారి తండ్రి సార మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ నా కుమారుడి చదువుకై ఆర్థిక సహాయం అందజేస్తున్న జడల యషిల్ గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ డా.పగిడాల జలంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### రైల్వే ట్రాక్ దాటితేనే పొలం..

# సిరిపురం రైతుల దుస్థితి

**ప్రాణాలను పణంగా పెట్టి ట్రాక్ దాటుతున్న రైతులు**

**సమస్య పరిష్కారానికి ఎంపీకి వినతిపత్రం**

మర్పల్లి, మే 18 (విజన్ ఆంధ్ర):వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం పరిధిలోని సిరిపురం గ్రామం లో రైల్వే లైన్ అవతల వందలాది ఎకరాల సాగుభూములు ఉండగా, ఆ భూములే అనేక కుటుంబాలకు ప్రధాన జీవనాధారంగా మారాయి. అయితే ప్రస్తుతం ఆ భూములకు వెళ్లేందుకు సరైన రహదారి లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రైల్వే ట్రాక్ కింద ఉన్న చిన్న కాలువ ద్వారానే రైతులు తమ పొలాలకు చేరుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ కాలువ గురించి అధికారులను ప్రశ్నించగా, అది కేవలం నీటి ప్రవాహం కోసం మాత్రమే నిర్మించబడిందని, మనుషులు లేదా వాహనాల రాకపోకలకు కాదని స్పష్టం చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. మరో ప్రత్యామ్నాయ మార్గం లేకపోవడంతో రైతులు అదే చిన్న కాలువను ఆధారంగా చేసుకుని పొలాలకు వెళ్లాల్సి వస్తోంది. వ్యవసాయ యంత్రాలు, ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, విత్తనాల బండ్లు వెళ్లేందుకు వీలు లేకపోవడంతో సాగు పనులు సకాలంలో పూర్తిచేయలేక రైతులు తీవ్ర నష్టాలు చవిచూస్తున్నారు.

దారిలేని కారణంగా రైతులు తమ ప్రాణాలను పణంగా పెట్టి నేరుగా రైల్వే ట్రాక్ దాటుతూ పొలాలకు వెళ్తున్నారు. రైళ్ల రాకపోకల మధ్య ఈ పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా మారినా, తప్పనిసరి పరిస్థితుల్లో రైతులు అదే మార్గాన్ని వినియోగిస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ సిరిపురం గ్రామ యువకులు సోమవారం



చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ఉన్న కాలువను లిమిటెడ్ హైట్ సబ్వేగా మార్చాలని లేదా వ్యవసాయ వాహనాలు సులభంగా వెళ్లేలా కొత్త అండర్‌పాస్ నిర్మించాలని వారు విజ్ఞప్తి చేశారు.రైతుల పక్షపాతిగా స్పందించి తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి న్యాయం చేయాలని గ్రామ యువకులు ఎంపీని కోరారు. సమస్య పట్ల సానుకూలంగా స్పందించారని యువకులు తెలిపారు.

# మర్పల్లి సహకార సంఘానికి ఎస్సీ రిజర్వేషన్?

**రాజకీయంగా వేడెక్కుతున్న సమీకరణాలు**

మర్పల్లి, మే 18 (విజన్ ఆంధ్ర) రాష్ట్ర వ్యాప్తంగా సహకార సంఘాల పాలకవర్గాల నియామకంపై ప్రభుత్వం కసరత్తు వేగవంతం చేస్తుండగా, వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) పై ప్రత్యేక దృష్టి నెలకొంది. ముఖ్యంగా ఈసారి చైర్మన్ పదవిని ఎస్సీ వర్గానికి కేటాయించే అవకాశాలు ఉన్నాయనే వార్తలు స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.కమిటీలు ఇలా...ఓక్కో సంఘానికి:

1 చైర్మన్, 12 మంది సభ్యులు ఉండనున్నారు. వీటిలో 1 ఎస్సీ మహిళ,1 ఎస్టీ మహిళ,2 బీసీ,1 ఓసీ మహిళ మిగతా జనరల్ సభ్యులు ఉండనున్నట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.ఇప్పటివరకు మర్పల్లి సహకార సంఘంలో ఎస్సీ వర్గానికి చెందిన చైర్మన్ ఒక్కరైనా లేకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నామినేటెడ్ విధానంలో కొత్త పాలకవర్గాలను ఏర్పాటు చేయాలని భావిస్తున్న తరుణంలో, సామాజిక సమతుల్యత దృష్ట్యా ఈసారి ఎస్సీ రిజర్వేషన్ వచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల బదులు నామినేటెడ్ పద్ధతిలో పాలకవర్గాలను నియమించేందుకు సిద్ధమవుతోంది. దీంతో స్థానికంగా రాజకీయ నాయకులు, ఆశావహులు పార్టీ పెద్దల చుట్టూ తిరుగుతూ పదవుల కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. మర్పల్లి మండలంలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది.ఇప్పటివరకు ఎస్సీ చైర్మన్ లేని నేపథ్యం సామాజిక న్యాయం కోణంలో ప్రభుత్వ నిర్ణయం ఉండొచ్చన్న అంచనా వేస్తున్నారు. దీంతో స్థానిక ఎస్సీ నాయకుల్లో ఆశలు పెరుగుతున్నాయి.ఈ పరిణామాల నేపథ్యంలో మర్పల్లిలో ఎస్సీ వర్గానికి చెందిన నేతలు చైర్మన్ పదవిపై ఆశలు పెట్టుకుని రాజకీయంగా చురుకుగా మారుతున్నారు.మర్పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మండలంలోని రైతులకు కీలకంగా మారింది.పంట రుణాలు,ఎరువుల సరఫరా,ధాన్యం కొనుగోలు,వ్యవసాయ సేవలు

ఇవి అన్నీ ఈ సంఘం ద్వారానే రైతులకు అందుతున్నాయి. అందుకే చైర్మన్ పదవి రాజకీయంగా కూడా ప్రాధాన్యత సంతరించుకుంది.

**త్వరలో క్లారిటీ?**

ప్రభుత్వం త్వరలోనే నియామకాలపై స్పష్టత ఇవ్వనున్నట్లు సమాచారం. మర్పల్లి సహకార సంఘం చైర్మన్ పదవి ఎస్సీ రిజర్వేషన్ కిందకు వస్తుందా లేదా అన్నది తేలితే స్థానిక రాజకీయాల్లో కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది.

# భైంసాలో పెట్రోల్, డీజిల్ కొరత

**–వాహనదారులు, రైతులు ఇబ్బందుల్లో**

భైంసా :మే 18:విజన్ ఆంధ్ర :నిర్మల్ జిల్లా: భైంసా పట్టణంలో గత వారం రోజులుగా పెట్రోల్, డీజిల్ కొరత తీవ్రంగా నెలకొంది. పట్టణంలోని పలు పెట్రోల్ బంకులలో ఇంధనం కోసం వాహనదారులు, రైతులు గంటల తరబడి వేచి చూస్తూ ఇబ్బందులు పడుతున్నారు.

భైంసా పట్టణంలోని రిలయన్స్, హెచ్‌పీ, ఇండియన్, భారత్, నయారా వంటి పలు పెట్రోల్ బంకులలో ఇంధనం లభించక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ద్విచక్ర వాహనాలతో పాటు ట్రాక్టర్లు, హార్వెస్టర్లు వంటి వ్యవసాయ యంత్రాల యజమానులు ఇంధనం కోసం అల్లాడుతున్నారు. ఉదయం కొద్దిసేపు మాత్రమే పరిమితంగా ఇంధనం అందిస్తున్నారని వినియోగదారులు తెలిపారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఎక్కడా లేని విధంగా, కేవలం భైంసా పట్టణంలోనే ఈ కొరత ఏర్పడటం గమనార్హం. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, రైతులు మార్కెట్ అవసరాల నిమిత్తం పట్టణానికి వస్తుంటారు. ఈ కొరత వారి దైనందిన కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తోంది.

రాబోయే ఖరీఫ్ సీజన్ దృష్ట్యా వ్యవసాయ పనులకు డీజిల్ అత్యవసరం. పొలాలను దున్నడానికి, ఇతర పనులకు డీజిల్ అవసరం. ప్రస్తుతం నెలకొన్న కొరతతో రైతులు తమ వ్యవసాయ పనులు సకాలంలో పూర్తి చేసుకోలేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు పెంచినప్పటికీ, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ కొరతను వెంటనే నివారించాలని వాహనదారులు, రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు



# మర్పల్లిలో ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు

మర్పల్లి, ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలో శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను సగర సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో నీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రామేశ్వర్, హిందూ వాహిని జిల్లా అధ్యక్షులు రమేష్ సాగర్, రవీందర్ సాగర్ మాట్లాడుతూ.. పట్టుదలకు, క్రమశిక్షణకు భగీరథ మహర్షి నిదర్శనమని, ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సగర సామాజిక వర్గ అభ్యున్నతికి అందరూ ఐక్యంగా కృషి చేయాలని కోరారు. ఈ వేడుకల్లో సంఘం నాయకులు , రమేష్, జ్ఞానేశ్వర్, మహేష్, తులసిదాస్, మల్లేశం, తిరుపతి, నాగరాజ్, హరికృష్ణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# గుడిపూడి వెంకట రావమ్మ జ్ఞాపకార్థం యువతకు క్రిడా పోటీలు



కారేపల్లి,ఏప్రిల్ 23(విజన్ ఆంధ్ర) మండల స్థాయి (సింగరేణి - కామేపల్లి) క్రికెట్ పోటీలు మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామంలో శుక్రవారం ప్రారంభమవుతాయని టోర్నమెంట్ నిర్వాహకులు ఎన్నారై గుడిపూడి తిరుమలరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తన నాయనమ్మ గుడిపూడి వెంకట రావమ్మ జ్ఞాపకార్థం గేట్ కారేపల్లిలో మండల స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ టోర్నమెంట్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.25 వేలు,ద్వితీయ బహుమతి రూ.15 వేలు,తృతీయ బహుమతి రూ.10 వేలు గాను నిర్ణయించామని, ఎంట్రీ ఫీజు రూ.600లను టీం యాజమాన్యం విజయ్( 9705291266),కమలాకర్( 800850 2443),సాయి(789399 0284),రమేష్ (7989797987)లను సంప్రదించాలని తెలిపారు.యువత అధిక సంఖ్యలో పాల్గొని క్రీడా పోటీలను విజయవంతం చేయాలని కోరారు.

# ఆర్టీసీ డిపో ఎదుట కార్మికుల ధర్నా...

బోధన్, ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర) : తమ డిమాండ్లు పరిష్కరించాలని ఆర్టీసీ కార్మికులు చేపడుతున్న సమ్మె గురువారానికి రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా బోధన్ ఆర్టీసీ జేఏసీ పిలుపు మేరకు రెండో రోజు గురువారం పట్టణంలోని డిపో ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా ఏసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిపో దగ్గర పెద్ద ఎత్తున పోలీస్ సిబ్బంది ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జేఏసీ చైర్మన్ దశరథ్, వైస్ చైర్మన్లు సంజీవ్ రెడ్డి, అనీఫ్, ఏ ఆర్ కె రెడ్డి, సుధాకర్ రెడ్డి, విట్టల్ రెడ్డి, సురేష్, బాబురావు, కొండల్ రావు, మోహన్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు



# వడ దెబ్బ తగిలి మృతి చెందిన రైతు ఓదయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి

## బిఎస్పి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్,



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 23 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో గత నాలుగు రోజుల క్రితం హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కు వరి ధాన్యం తెచ్చిన ఆరేపల్లేకు చెందిన నమిలికొండ,విలాసాగరం ఓదయ్య వడదెబ్బ తగిలి బుధవారం రోజున హాస్పిటల్ లో చనిపోవడం జరిగిందని బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన వడ్లు ఇంకా మార్కెట్ ఆవరణలోనే ఉన్నాయని,నిబంధనల ప్రకారం వడ్ల తేమ శాతం రావడానికి మూడు రోజులు ఎండలో ధాన్యం ఎండబోస్తూ తీవ్ర అస్వస్థకు గురి కావడం జరిగిందన్నారు.అతని భార్య కూడా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నదన్నారు.మార్కెట్ ఆవరణలో చనిపోతే రైతుకు నిబంధన ప్రకారం ఐదు లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వవలసి ఉంటుందని,ఇట్టి విషయంలో మంత్రి పొన్న ప్రభాకర్ గౌడ్ మరియు మార్కెట్ చైర్మన్ పాలకవర్గం యుద్ధ ప్రాతిపదికన ఆ రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని బీఎస్పీ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. హుస్నాబాద్ లో వ్యవసాయ మార్కెట్ లో కాకుండా మిగతా రెండు సెంటర్లలో ఒక్క వడ్ల గింజ కూడా కొనలేదని ఆరోపించారు. ఒకవైపు అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వడ్లలో తేమ శాతం 17% వస్తే వడ్లను 42 కిలోలతో కొనుగోలు చేస్తే మార్కెట్లో చాలావరకు ఇబ్బందులు తొలుగుతాయన్నారు. ఈ విషయాలను స్థానిక మంత్రి స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఇంటర్ ఫలితాలలో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ అభినందనీయం

ఎమ్మెల్యే కాలే యాదయ్య



చేవెళ్ల,ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర): మరింత కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి ప్రతిభ చాటిన సందర్భంగా గురువారం ఆయన వారిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన విద్యార్థులకు మోడల్స్ అందించి అభినందనలు తెలిపారు. విద్యే భవిష్యత్తుకు బాట చూపుతుందని, లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. పాఠశాల ఉపాధ్యాయుల కృషి కూడా ఈ విజయానికి కారణమని ప్రశంసించారు. తల్లిదండ్రుల సహకారం విద్యార్థుల ఎదుగుదలకు కీలకమని పేర్కొన్నారు. ఇలాంటి ఫలితాలు సాధించడం ద్వారా పాఠశాల ప్రతిష్ట మరింత పెరిగిందన్నారు. భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమత వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్ లు మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి, మంగలి కళ్యాణియాదగిరి, ముడవత్ కృష్ణ నాయక్, శ్రీనివాస్, ముడిమ్యాల్ మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, సర్దార్ నగర్ ఏఎంసీ చైర్మన్ సురేందర్ రెడ్డి, నాయకులు గిరిధర్ రెడ్డి, ఖదీర్ హుస్సేన్, ఎంఈఓ పురందాస్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చిన్నప్పరెడ్డి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# నీళ్లు లేవు... మాటలు మాత్రం చాలేనా?

## కల్మోడలో ప్రజల ఆగ్రహ జ్వాలలు



మర్పల్లి, మే 18(విజన్ ఆంధ్ర) వికారాబాద్ జిల్లా మండల పరిధిలోని కల్మోడ గ్రామంలో మూడు నెలలుగా తాగునీటి కోసం ప్రజలు పడుతున్న కష్టాలు ఎట్టకేలకు ఆగ్రహ జ్వాలలుగా మారాయి. అధికారులు, పాలకులు సమస్యను పట్టించుకోకుండా చేతులు ముడుచుకుని కూర్చోవడంతో గ్రామస్తులు తీవ్రంగా మండిపడుతున్నారు. పలుమార్లు విన్నవించినా, కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో గత గురువారం (14వ తేదీ) పంచాయతీ కార్యాలయంలోనే నేలపై కూర్చొని బీజేపీ నాయకులు, గ్రామస్తులు నిరసన చేపట్టారు. “ప్రజలకు తాగునీరు కూడా అందించలేని పాలనకు అర్ధమేంటి?” అంటూ అధికారులను నిలదీశారు. అధికారుల నిర్లక్ష్యం ఇక్కడితో ఆగలేదు. సమస్య పరిష్కారం దిశగా ఒక్క అడుగు కూడా ముందుకేయకపోవడంతో చివరికి గ్రామస్తులే స్వయంగా రంగంలోకి దిగాల్సి వచ్చింది. సోమవారం వ్యవసాయ పొలంలోని బోర్‌వెల్ నుంచి నీటిని ట్యాంకులో నింపి గ్రామానికి సరఫరా చేయడం పరిస్థితి ఎంత దారుణంగా ఉందో స్పష్టంగా చూపుతోంది. “ఇది పాలన వైఫల్యం కాదు... ప్రజలతో క్రూరమైన ఆట” అంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు నెలలుగా నీటి కోసం అలమటిస్తున్న ప్రజల కష్టాలు అధికారులకు కనిపించడంలేదా? లేక ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తున్నారా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఇంకా రెండు రోజుల్లో సమస్యను శాశ్వతంగా పరిష్కరించకపోతే పంచాయతీ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షకు దిగుతామని, పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని గ్రామస్తులు, బీజేపీ నాయకులు హెచ్చరికలు చేస్తున్నారు.

# యూత్ వీక్ సెలెబ్రేషన్స్ 2కే రన్

కల్లూరు,మే 18(విజన్ ఆంధ్ర ) మినీ స్టేడియంలో కల్లూరు మండల అధికారి చంద్ర శేఖర్,సీనియర్ సిటిజన్,యూత్,డి.వై.యస్.వో సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో యూత్ వీక్ వేడుకలను చేపట్టారు.

ఇందులో భాగంగా నిర్వహించిన 2కే రన్ మినీ స్టేడియం నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు వెళ్లి తిరిగి స్టేడియానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ ఛైర్మన్ మోహన్ నాయక్, కమిషనర్ రాజశేఖర్, తహశీల్దార్,ఎంపీవో,యోగా సభ్యులు రఘునాథ్ బాబు,వాకర్స్, ప్రభుత్వ ఉద్యోగులు, క్రీడాకారులు పాల్గొన్నారు.





## కల్లూరు లో నిలిచిపోయిన కార్గో సేవలు అవస్థలు పడుతున్న ప్రజలు

కల్లూరు, మే 18(విజన్ ఆంధ్ర ) : బస్టాండ్లో గత 20 రోజులుగా కార్గో సేవలు నిలిచిపోయాయి దీంతో ప్రజలు తమ సరుకులను రవాణా చేసేందుకు అవకాశం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులను ప్రశ్నించగా టెండర్ పూర్తికాకుండానే కార్గో సేవలు నిర్వహించే వ్యక్తి నష్టం వస్తుందని సేవలు ఆపేసినట్లు తెలిపారు. మామిడిపండ్ల సీజన్లో కార్గో సేవలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. సేవలు పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్ర బిజెపి అధ్యక్షునీ కలసిన పడమటి జగన్మోహన్ రెడ్డి



భువనగిరి మే18(విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్ర రావునీ బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి మరియు ఎన్ఆర్ఐ పడమటి శ్యాంసుందర్ రెడ్డి పాండురంగారెడ్డి వారి నివాసంలో కలిసి వారిని ఘనంగా సత్కరించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోని రైతులు పడుతున్న కష్టాలను వారికి వివరించినారు.

## సుబ్రహ్మణ్యస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కుంభం



భువనగిరి మే 18(విజన్ ఆంధ్ర) : తమిళనాడులోని తూత్తుకుడి జిల్లాలో ఉన్న ప్రసిద్ధ తిరుచెందూర్ సుబ్రహ్మణ్య స్వామి దేవాలయంలో మురుగన్ (కుమారస్వామి) స్వామి వారిని భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , వారి సతీమణి కిరణ్ జ్యోతి తో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

## స్వర్ణ గిరిలో స్వామివారికి పంచామృత అభిషేకం

భువనగిరి మే 18(విజన్ ఆంధ్ర) : స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో ఆదివారం రోహిణి నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీ మదన వేణుగోపాల స్వామి వారికి ఉదయం పాలు పెరుగు తేనె చక్కర పండ్ల రసాలు పసుపు కుంకుమ చందనాదులతో నవ కలశ పూర్వక పంచామృతాభిషేకం నిర్వహించారు.

# రైతు మహా ధర్నా లో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి

దౌల్తాబాద్ ప్రతినిధి మే 18 (విజన్ ఆంధ్ర) : వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ : రైతు మహా ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ లో రైతులకు కనీసం గన్నీ బ్యాగులు కూడా పంపిణీ చేయలేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దౌల్తాబాద్ మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

ప్రభుత్వం సరైన సమయంలో వడ్లు కొనుగోలు చేయక సరిపడ గన్ని బ్యాగుల సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

కొనుగోలు కేంద్ర నిర్వాహకులు వడ్లలో తాలు ఉంది అని చెప్పి ఒక క్వీంటాలకు 10 కిలోల చోప్పున షూట్ తియ్యడం జరుగుతుంది.. ఒక క్వీంటాలుకు 10 కిలోల చోప్పున తిస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారు అలాగే అమలి చార్జీలు అని ఒక సంచికి 30/- రూపాయలు వసూలు చేస్తున్నారు అని హెచ్చరించారు.





వెంటనే రైతులకు సరిపడ గన్ని బ్యాగులు అందించి వడ్లు కొనుకోలు చేసి రెండు రోజుల్లో డబ్బులు అకౌంట్లో జమ చేయాలని కాంగ్రెస్ సర్కార్ ను రేవంత్ రెడ్డిని డిమాండ్ చేస్తున్నాము అని తెలిపారు. కనీసం నీ సొంత నియోజకవర్గం కొడంగల్ రైతులకు గన్నీ బ్యాగులు కూడా పంపిణీ చేయలేకపోతున్నవంటే రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఏవిధంగా ఉందో ప్రజలు గ్రహించాలి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు...

కారేపల్లి,మార్చ్ 04(విజన్ ఆంధ్ర) : గ్రామాలలో సంఘాల బలోపేతం,మహిళల అర్థికాభివృద్ధికి కృషి చేస్తున్న గ్రామ సమాఖ్య సహాయకుల(వీవోఏ ) కు పనికి తగిన ప్రతిఫలం దక్కటం లేదని వీవోఏల సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు బొడ్డుపల్లి వసంత,ఈసం నాగమణిలు ఆవేదన వ్యక్తం చేశారు. బుదవారం కారేపల్లిలో సింగరేణి మండల వీవోఏలు కొత్తగా సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సంఘం ద్వారా వీవోఏల సమస్యలు పరిష్కారంకు కృషి చేయటంతో పాటు సెర్ప్ ప్రాజెక్టు ద్వారా ఇచ్చే ఆదేశాలను వెంటనే అమలు చేయటానికి కృషి చేస్తామన్నారు. వీఏవో లకు ప్రభుత్వమే పూర్తి వేతనాలు చెల్లించాలని కోరారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షురాలి గా బొడ్డుపల్లి వసంత,కార్యదర్శిగా ఈసం నాగమణి, కోశాధికారిగా చీకూర్తి సుజాత లను ఎన్నకున్నారు. అనంతరం సంఘ బాధ్యులు సింగరేణి మండల ఐకేపీ ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లుకు



వినతి ప్రతం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకురాళు పీ.మమత, బీ.సింధుజ,వై.కళ్యాణి,పి.రమాదేవి,జీ.మోహన్, టీ.లలిత, కే.వెంకటేశ్వర్లు,కే.మంగతాయి, ఎన్.అనూష,సీహెచ్. లక్ష్మి.పీ.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీలు ఎప్పుడో..?

**ఒకేచోట ఏళ్ల తరబడి అధికారుల తిష్ట**

**ఇష్టారాజ్యంగా విధుల నిర్వహణపై ప్రజల్లో అసంతృప్తి**

మర్పల్లి మే 18 (విజన్ ఆంధ్ర) వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం లోని పలు ప్రభుత్వ శాఖల్లో అధికారులు, ఉద్యోగులు సంవత్సరాల తరబడి ఒకేచోట కొనసాగుతున్న పరిస్థితిపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ముఖ్యంగా ఉపాధ్యాయ, రెవెన్యూ, పంచాయతీరాజ్ తదితర శాఖల్లో కొందరు నాలుగు నుంచి తొమ్మిది సంవత్సరాలుగా అదే స్థానంలో విధులు నిర్వహిస్తున్నప్పటికీ ఇప్పటివరకు బదిలీలు జరగకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

రాజకీయ పలుకుబడులు, పైరవీల కారణంగా కొందరు ఉద్యోగులు ట్రాన్స్ఫర్ కాకుండా కొనసాగుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో అధికారులు తమ విధులను ఇష్టానుసారంగా నిర్వహిస్తున్నారని, ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్య ధోరణి పెరిగిందని స్థానికులు మండిపడుతున్నారు. “ఇక్కడే పాగా వేసి ఆడింది ఆట.. పాడింది పాట” అన్నట్లుగా కొందరి వ్యవహార శైలి మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీర్ఘకాలంగా ఒకేచోట కొనసాగుతున్న ఉద్యోగుల వల్ల పారదర్శకత దెబ్బతింటోందని, కొత్త అధికారులకు అవకాశం లేకుండా పోతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ నిబంధనల




ప్రకారం నిర్దిష్ట కాలం పూర్తి చేసిన ఉద్యోగులను వెంటనే బదిలీ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి అన్ని శాఖల్లో సమగ్ర బదిలీలు చేపట్టి పరిపాలనలో పారదర్శకత తీసుకురావాలని కనీసం మండల స్థాయిలో అధికారు ఇతర మండలలకు బదిలీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# టేకులపల్లి మండలంలో రైతులకు మంకీ గన్స్, అడవి పందుల వలల పంపిణీ

## పంటలను కోతులు, అడవి పందుల బెడద నుంచి రక్షించుకోవాలని శాస్త్రవేత్తల సూచనలు

టేకులపల్లి, మే 18(విజన్ ఆంధ్ర) : కృషి విజ్ఞాన కేంద్రం భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో టేకులపల్లి మండలంలోని నైన్త్ మైల్ తండా మరియు సాయన్నపేట గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం హైదరాబాద్ సకశేరుకాలు–చీడపీడల యాజమాన్య విభాగం సహకారంతో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పంట పొలాల్లో కోతులు, అడవి పందుల బెడద నుంచి పంటలను రక్షించుకునే విధానాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ శాస్త్రవేత్త డా. సునీత దేవి మాట్లాడుతూ, గిరిజన ఉపప్రణాళిక పథకం కింద ఎంపిక చేసిన 20 మంది రైతులకు కోతుల బెడద నివారణ కోసం మంకీ గన్స్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రైతులు వీటిని సక్రమంగా వినియోగించుకుని కూరగాయలు, వరి, మొక్కజొన్న వంటి పంటలను కోతులు మరియు అడవి పందుల బెడద నుంచి రక్షించుకోవచ్చని



సూచించారు. రైతులు సమర్థంగా ఉపయోగిస్తే భవిష్యత్తులో మరింత పెద్ద సంఖ్యలో రైతులకు ఈ పరికరాలను అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. టి. భారత్ మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా కోతులు మరియు అడవి పందుల కారణంగా రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని రైతుల నుంచి వచ్చిన వినతుల మేరకు నైన్త్ మైల్ తండా, సాయన్నపేట గ్రామాలను ఎంపిక చేసి మంకీ గన్స్, అడవి పందుల వలలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రైతులు అధిక దిగుబడుల ఆశతో మోతాదుకు మించి ఎరువులు వాడటం వల్ల భూసారం తగ్గిపోతుందని, సమతుల్య ఎరువుల వినియోగంపై దృష్టి పెట్టాలని సూచించారు. చీడపీడల విభాగ శాస్త్రవేత్త డా. శ్రీనివాస్ రెడ్డి మంకీ గన్స్ వినియోగంపై ప్రత్యక్ష డెమో నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా గ్రామాల్లోని ఇద్దరు రైతులకు అడవి పందుల నివారణ వలలను అందజేసి వాటి వినియోగ విధానాన్ని వివరించారు. ఉద్యాన శాస్త్రవేత్త బి. శివ మాట్లాడుతూ, మంకీ గన్స్ ముఖ్యంగా కూరగాయ పంటలకు ఎంతో ఉపయోగకరమని, భవిష్యత్తులో వీటి వినియోగాన్ని మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి అన్నపూర్ణ మాట్లాడుతూ, కెవికె భద్రాద్రి కొత్తగూడెం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని పంట నష్టాలను తగ్గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు 60 మంది అభ్యుదయ మరియు మహిళా రైతులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త కెమిస్టుల సమ్మెకు మద్దతు

## తహసీల్దార్ పురుషోత్తంకు మెడికల్ షాపుల యజమానుల వినతిపత్రం

మర్పల్లి, మే 18 (విజన్ ఆంధ్ర) :మండల కేంద్రంలోని మెడికల్ షాపుల యజమానులు దేశవ్యాప్తంగా ఈ నెల 20న నిర్వహించనున్న కెమిస్టుల సమ్మెకు సంబంధించి సోమవారం తహసీల్దార్ పురుషోత్తంకు వినతిపత్రం అందజేశారు. ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ పిలుపు మేరకు ఆన్‌లైన్ మందుల విక్రయాలను నిలిపివేయాలని, కార్పొరేట్ సంస్థల అధిక డిస్కౌంట్ విధానాలను అరికట్టాలని, నకిలీ మందుల విక్రయాలను నివారించాలని డిమాండ్ చేస్తూ ఈ సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆన్‌లైన్ ద్వారా మందుల విక్రయాలు పెరగడంతో చిన్న స్థాయి మెడికల్ షాపులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రోగుల ఆరోగ్య పరిరక్షణ కోసం నిబంధనలు కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమ్మెకు తమ పూర్తి మద్దతు ఉంటుందని, మండలంలోని మెడికల్ షాపులు కూడా స్వచ్ఛందంగా పాల్గొంటాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, తిరుపతి, రమేష్ కుమార్, వీరేశం మండలంలోని పలువురు మెడికల్ షాపుల నిర్వాహకులు, కెమిస్టుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఎంసెట్ పరీక్షలో మెరిసిన తాడిచర్ల జూనియర్ కళాశాల విద్యార్థులు

మల్హర్, మే 18 విజన్ ఆంధ్ర : తెలంగాణ ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన జ్యూరాజజు (ఎంసెట్) ఫలితాలలో మలహార్ మండలంలోని తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షలో కళాశాలకు చెందిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించి అర్హత పొందారు. బైపీసీ (బైపీసీ ) విభాగంలో ఐదుగురు, మ్యాథ్స్ (ఎంపిసి) విభాగంలో ఐదుగురు విద్యార్థులు ఈ ఘనత సాధించారు. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ విజయ దేవి మరియు అధ్యాపక బృందం ఘనంగా అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ విజయ దేవి మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి జ్యూరాజజులో అర్హత సాధించిన విద్యార్థులకు ఉన్నత చదువుల్లో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ఉచిత బోధన లభిస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులందరూ తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరాలని ఆమె కోరారు. మన కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం ద్వారా ఉచితంగా ఎంసెట్ మరియు నీట్ కోచింగ్ అందిస్తున్నామని, గ్రామీణ ప్రాంత




విద్యార్థులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# ఫోర్త్ సిటీ' కలలు కాదు.. ముందుగా హైదరాబాద్‌కు నీళ్లు ఇవ్వండి!

- కుత్బుల్లాపూర్‌లో నీటి ఎద్దడిపై బీఆర్ఎస్ ఆందోళన
- జలమండలి వద్ద ఖాళీ బిందెలతో నిరసన.. ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే కేపీ వివేకానంద ధ్వజం
- వారం రోజుల్లో సమస్యలు పరిష్కరించకపోతే సీఎం నివాసం ముట్టడిస్తామని హెచ్చరిక

కుత్బుల్లాపూర్, మే 18 (విజన్ ఆంధ్ర) : ఒకవైపు హైదరాబాద్ నగర ప్రజలు గుక్కెడు తాగునీటికోసం తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం 'ఫోర్త్ సిటీ' పేరుతో కొత్త కలలు చూపించడం దారుణమని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద మండిపడ్డారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నెలకొన్న తాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి జలమండలి కార్యాలయం ఎదుట భారీ ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఖాళీ బిందెలతో నిరసన తెలిపిన బస్తీవాసులు ప్రభుత్వం, వాటర్ వర్క్స్ అధికారుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో రోజురోజుకూ నీటి సమస్య తీవ్రమవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**'గాలి మోటార్లలో తిరుగుతూ గాలి మాటలు చెబుతున్నారు'**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ.. కోట్లాది జనాభా ఉన్న హైదరాబాద్ నగరానికి కనీస తాగునీటి సౌకర్యం కల్పించలేని ప్రభుత్వం, జనావాసాలు లేని ప్రాంతాల్లో 'ఫోర్త్ సిటీ' నిర్మాణం గురించి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గాలి మోటార్లలో తిరుగుతూ ప్రజలకు గాలి మాటల హామీలు ఇస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల సమయంలో వందలాది హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించిందన్నారు. నగరాభివృద్ధి, తాగునీటి అవసరాలపై దృష్టి



పెట్టాల్సిన ప్రభుత్వం నిధుల కొరతతో జలమండలిని నిర్వీర్యం చేసిందని ఆరోపించారు.

**బీఆర్ఎస్ హయాంలో నీటి కష్టాలు లేవు**

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ సీఎం కె. చంద్రశేఖర్ రావు ముందుచూపుతో వేల కోట్ల రూపాయలు వెచ్చించి రిజర్వాయర్లు, పైపులైన్లు నిర్మించారని ఎమ్మెల్యే గుర్తుచేశారు. పదేళ్లపాటు నగరంలో తాగునీటి కోసం ప్రజలు రోడ్డెక్కే పరిస్థితి రాలేదన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో మళ్లీ పాత రోజులు తిరిగి వచ్చాయని, 24 గంటల నీటి సరఫరా హామీ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజలు ట్యాంకర్ల కోసం గంటల తరబడి ఎదురుచూడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.

**జలమండలికి నిధుల విడుదల చేయాలి**

బడ్జెట్‌లో సరిపడ నిధులు కేటాయించకపోవడంతో జలమండలి, సీవరేజ్ బోర్డు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న మురుగునీటి కాలువల నిర్మాణాలు, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే ప్రత్యేక నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

వారం నుంచి పది రోజుల్లోగా సమస్యలు పరిష్కరించకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బస్తీవాసులతో కలిసి సీఎం నివాసాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఈ ఆందోళన కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు, కార్పొరేటర్ టికెట్ ఆశావహులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మే 20న దేశవ్యాప్తంగా
# మెడికల్ షాపుల బంద్

మల్హార్, మే 18 విజన్ ఆంధ్ర: ఆన్‌లైన్ ద్వారా డ్రగ్స్ విక్రయాలను తక్షణమే నిషేధించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20వ తేదీ బుధవారం దేశవ్యాప్తంగా చేపట్టే మెడికల్ షాపుల బంద్‌కు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండల డ్రగిస్ట్ అండ్ కెమిస్ట్ కమిటీ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు స్థానిక ఎస్సై-2 రాజన్, తహసీల్దార్‌కు కమిటీ ప్రతినిధులు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఆన్‌లైన్ ఫార్మసీల వల్ల నార్కోటిక్ డ్రగ్స్ (మత్తు మందులు) సరఫరా విచ్చలవిడిగా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ కమిటీ పిలుపులో భాగంగా మే 20న మల్హార్ మండలంలోని అన్ని మెడికల్ షాపులను పూర్తిగా మూసివేయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ బంద్‌కు మండల ప్రజలు, వ్యాపారులు సహకరించాలని కోరారు. అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ప్రజలు ఒక రోజు ముందుగానే తమకు కావలసిన మందులను కొనుగోలు చేసి పెట్టుకోవాలని కమిటీ విజ్ఞప్తి చేసింది.

## బడి బాట కార్యక్రమం నిర్వహించిన ఉపాధ్యాయులు

కల్లూరు, మే 18(విజన్ ఆంధ్ర ) మున్సిపాలిటీ స్థానిక ఎంపీపీస్ పాఠశాల ఉపాధ్యాయ ల బృందం బడిబాట కార్యక్రమంలో పాల్గొని బడి ఈడు పిల్లలు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ ప్రీ ప్రైమరీ పాఠశాలలో లీకేజీ , యూకేజీ , విద్యా విధానం అవలంబించటం జరుగుతుందని పిల్లల తల్లిదండ్రులకు తెలియచేస్తూ, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఈ సంవత్సరం జవహర్ నవోదయ పాఠశాలలో ఇక్కడ చదివిన ఇద్దరు విద్యార్థులు అర్హత సాధించారాని ప్రచారంలో తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరకా రామారావు, టీచర్ అనిత, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లలో మంత్రి పొన్నం విఫలం

**మంత్రిగా నియోజకవర్గ రైతులకు చేసింది ఏమీ లేదు**

**ధాన్యం కొనుగోళ్లపై కనీసం రివ్యూ చేయకపోవడం విడ్డూరం**

**వడ్లు,మక్కలు, సన్నవర్ తక్షణమే కొనుగోలు చేయాలి**

**హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్**



హుస్నాబాద్విజన్ ఆంధ్ర మే 18 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయించడంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఘోరంగా విఫలమయ్యాడని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. సోమవారం హుస్నాబాద్ మండలం పందిళ్ళ గ్రామ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర పారాబాయిల్డ్ మిల్లుతోపాటు సమీపంలోని పలు రైస్ మిల్లులను ఆయన సందర్శించి ధాన్యం నిలువలు, కొనుగోళ్లపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ హుస్నాబాద్ లో ఎన్నో మార్పులు చేస్తానని, ఇది ప్రజా ప్రభుత్వమని, రైతు ప్రభుత్వం అని నిరంతరం ప్రకటనలు చేసే మంత్రి నియోజకవర్గంలో జరుగుతున్న ధాన్యం, మక్కలు, పొద్దు తిరుగుడు కొనుగోళ్లపై ఇప్పటివరకు కనీసం జిల్లా స్థాయి అధికారులతో రివ్యూ నిర్వహించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు ఎన్నడు కూడా తమ పంటను విక్రయించడంలో ఇబ్బందులు పడలేదన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికి చెందుతుందన్నారు. గతేడాది ధాన్యం నిలువలే రైస్ మిల్లులో ఉన్నందున ప్రస్తుతం కొనుగోలు జరగడం లేదన్నారు. మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ మిల్లుల్లో ఉన్న పాత స్టాకును ఖాళీ చేయించడంలో నిర్లక్ష్యం చేయడం వల్లే కొత్త స్టాకును మిల్లు యజమానులు తీసుకోలేకపోతున్నారని అన్నారు. ఒక మంత్రి ప్రాతినిథ్యం వహించే నియోజకవర్గం లోని రైతులే ఇంత ఇబ్బందులకు గురవుతున్నారంటే సాధారణ నియోజకవర్గాల్లో రైతుల పరిస్థితి ఏమిటో అర్థమవుతుందన్నారు. వెంటనే మంత్రి పొన్నం స్పందించి జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో రివ్యూ నిర్వహించి హుస్నాబాద్ నియోజకవర్గంతో పాటు జిల్లాలో వడ్లు, మక్కలు, పొద్దు తిరుగుడు పంటలను వెంటనే కొనుగోలు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. రోహిణి కార్తె సమీపిస్తున్నదని, వానాకాలం పనులకు సన్నద్ధమవుతున్న రైతులకు ఇంకా వడ్లు అమ్ముకునే పరిస్థితి లేకపోవడం దారుణం అన్నారు. వెంటనే స్పందించి కొనుగోలు వేగవంతం చేయకుంటే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలి

**ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి.**



భూపాలపల్లి జిల్లా మే 18 ( విజన్ ఆంధ్ర ) కాకతీయ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ఉద్యమకారుల జిల్లా అధ్యక్షుడు యాదండ్ల గట్టయ్య జిల్లా కార్యదర్శి పైడిపల్లి రమేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సహాయ కార్యదర్శి మందల రవీందర్ రెడ్డి హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక ఉద్యమాలు నిరాహార దీక్షలు ర్యాలీలు రైల్ రోకోలు వంటావార్పు కార్యక్రమాలు చేయడం జరిగింది అనేక కేసులతో జైలు పాలు అయి జైలు జీవితం గడిపినాము కావున ప్రభుత్వం మాకు 250 గజాల ఇంటి స్థలం ఉద్యమకారులకు 25000 పింఛన్ నెలకు ఇవ్వాలి ప్రభుత్వమే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి అని వారు అన్నారు అలాగే తెలంగాణ ప్రభుత్వం మమ్ములను గుర్తించి మాకు ఒక జీవో నెంబర్ రిలీజ్ చేయడం జరిగింది వారికి ప్రత్యేక ధన్యవాదాలు

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం, గుర్తింపు కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రభుత్వం జీవో ఆర్టీ నెంబర్ 679 ను జారీ చేసింది. సాధారణ పరిపాలన శాఖ ఈ జీవోను విడుదల చేసింది. ఈ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని అసువులు బాసిన, శారీరక వైకల్యం పొందిన లేదా జైలు జీవితం గడిపిన ఉద్యమకారులను గుర్తించి వారికి తగిన గుర్తింపు, సౌకర్యాలు కల్పించడం కమిటీ ఉద్దేశం కమిటీ చైర్మన్ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కే. కేశవరావు ఈ కమిటీకి చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. సభ్యులు మంత్రులు, ఎమ్మెల్సీలు ఇతర ప్రముఖులతో ఈ కమిటీ ఏర్పాటయింది. జరిగిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల

జిల్లా మహిళా అధ్యక్షురాలు గోపరాజు సాంబ లక్ష్మి.

బొమ్మెర రాజేశ్వరి మేకల సంపత్, క్యాతరాజు సాంబమూర్తి,బండారి రవి, బట్టు రవి, గీస సంపత్,గాదం జయ, ఎద్దు పుష్ప, వాసాల స్వప్న,మహమ్మద్ అన్వేర్, యాళ్ల సురేందర్, సుర రాజేష్,పుట్టపాక పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంపై హర్షాతిరేకాలు

**తెలంగాణ ఉద్యమకారుల కమిటీ ఏర్పాటుపై హర్షం**

**సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబులకు కృతజ్ఞతలు**

మల్హార్, మే 18 విజన్ ఆంధ్ర : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడానికి ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయడం పట్ల మండల కేంద్రమైన తాడిచెర్లలో ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ కారుల గుర్తింపుకు ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేయడం చారిత్రాత్మకం అని అన్నారు. సోమవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు బూడిద సతీష్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన తాడిచెర్ల లో ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి టియూఎఫ్ ఫోరం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య, ప్రధాన కార్యదర్శి ముడితనపల్లి ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. దశాబ్దాల తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షను గుర్తించి, వారి సంక్షేమం కోసం ఉన్నత స్థాయి కమిటీని



నియమించిన సీఎం రేవంత్ రెడ్డికి, ఐటీ అండ్ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఉద్యమకారుల ఉన్నత స్థాయి కమిటీ చైర్మన్‌గా నియమితులైన సీనియర్ నేత కె. కేశవరావుతో పాటు కమిటీ సభ్యులుగా ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్, ఎస్. రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డిలకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. జీవో నెంబర్ 679 ద్వారా ఏర్పాటైన కేకే కమిటీ ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి దోహదపడి నిజమైన ఉద్యమకారులందరికీ న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వంలో గత 9 ఏళ్లుగా చేసిన నిరంతర పోరాటాలు, అనేక వినతుల ఫలితంగానే ఈ కమిటీ ఏర్పాటైందని, అందుకు టియూఎఫ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టియూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, ఉద్యమ కారులు చొప్పరి రాజు, షేక్ చాంద్ పాషా, కోండ్ర సారయ్య, కోట చంద్రమౌళి, బడితల వెంకటస్వామి, గడ్డం లచ్చయ్య, కోట నవీన్, గణేష్, జునగరి పద్మ, మేకల కళ, వసంత, యశోద, విజయ తదితరులు పాల్గొన్నారు.

# 20న దేశ వ్యాప్తంగా మెడికల్ దుకాణాల బంద్

కాటారం, మే 18 (విజన్ ఆంధ్ర ) : డాక్టర్ల పర్యవేక్షణ లేకుండా ఆన్ లైన్ లో మందుల కొనుగోలు పెరుగుతున్న దానికి నిరసనగా ఈనెల 20న దేశవ్యాప్తంగా మందుల దుకాణాల బందుకు ఆ సంఘం నిర్వాహకులు పిలుపునిచ్చారు.

అనధికారికంగా వాడకం పెరుగుతున్న అక్రమ మందుల విక్రయాలను నివారించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20 న దేశ వ్యాప్తంగా కెమిస్టుల బంద్ కు పిలుపునిచ్చినట్లు జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీచర రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు సోమవారం కాటారం ఆర్డీఓ రాజు ప్రకాశ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ పిలుపు మేరకు బంద్ చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణ, చట్టబద్ధమైన ఔషధ పంపిణీ వ్యవస్థ రక్షణ, నకిలీ, అక్రమ మందుల విక్రయాల నివారణ కోసం నిర్వహిస్తున్న ఉద్యమమని తెలిపారు. ఆన్లైన్ ద్వారా నియంత్రణ లేని మందుల విక్రయాలు, నకిలీ ప్రిస్క్రిప్షన్లు, వైద్యుల పర్యవేక్షణ లేకుండా మందుల సరఫరా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ బందును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రైవేట్ హాస్పిటల్ యాజమానులు, కెమిస్టు, మెడికల్ దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

# పోక్సో కేసుపై రాజకీయ దుమారం

**- బండి సంజయ్‌ను కేంద్ర మంత్రి పదవి నుంచి తొలగించాలి**

**- నిష్పక్షపాత విచారణ కోసం రాష్ట్రపతి, ప్రధానమంత్రి కార్యాలయాలకు యూఎస్ఎఫ్ఐ వినతిపత్రాలు**

మేడ్చల్, మే 18 (విజన్ ఆంధ్ర): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడిపై నమోదైన పోక్సో కేసు నేపథ్యంలో నిష్పక్షపాత విచారణ జరగాలంటే బండి సంజయ్‌ను వెంటనే కేంద్ర మంత్రి పదవి నుంచి తొలగించాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యూఎస్ఎఫ్ఐ) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎం చంద్రకాంత్ డిమాండ్ చేశారు.

ఈ మేరకు భారత రాష్ట్రపతి కార్యాలయం, ప్రధానమంత్రి కార్యాలయానికి అధికారికంగా ఈమెయిల్ ద్వారా వినతిపత్రాలను పంపినట్లు ఆయన వెల్లడించారు.

ఈ సందర్భంగా చంద్రకాంత్ మాట్లాడుతూ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కుమారుడిపై మైనర్ బాలికకు సంబంధించిన అత్యాచార ఆరోపణలతో పోక్సో చట్టం కింద కేసు నమోదు కావడం దేశవ్యాప్తంగా ఆందోళన కలిగించే అంశమన్నారు. దేశ భద్రతా వ్యవస్థలు, దర్యాప్తు సంస్థలపై ప్రభావం చూపగల కీలక హోదాలో బండి సంజయ్ కొనసాగుతుండటం వల్ల విచారణ పారదర్శకతపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు.



బండి సంజయ్ అధికార పదవిలో కొనసాగితే బాధిత కుటుంబంపై ఒత్తిళ్లు, ప్రలోభాలు లేదా బెదిరింపుల అవకాశాలు తలెత్తే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే స్థానిక దర్యాప్తు అధికారులు కూడా ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేకుండా స్వేచ్ఛగా పనిచేయడంలో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడవచ్చని తెలిపారు.

చట్టం ముందు అందరూ సమానులనే రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడటానికి, బాధిత మైనర్ బాలికకు పూర్తి న్యాయం జరిగేలా చూడటానికి విచారణ పూర్తయ్యేంత వరకు బండి సంజయ్‌ను కేంద్ర మంత్రి పదవి నుంచి తప్పించాలని చంద్రకాంత్ డిమాండ్ చేశారు. ఈ అంశంపై రాష్ట్రపతి, ప్రధానమంత్రి తక్షణమే జోక్యం చేసుకుని నిష్పక్షపాత విచారణకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

### శ్రీ సరస్వతి అంత్య పుష్కరాలకు

# ఆహ్వానం...!

మహాదేవపూర్ మే 18 (విజన్ ఆంధ్ర) జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల్ కాళేశ్వరంలో జరగనున్న శ్రీ సరస్వతి అంత్య పుష్కరాలు మే 21 నుండి జరుగునున్న సందర్భంగా సోమవారం రోజున హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల సరస్వతి నది అంత్య పుష్కరాల ఆహ్వాన పత్రికను దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికను దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, దేవాదాయశాఖ సలహాదారు గోవింద హరి గౌరవ దేవాదాయ శాఖ కమీషనర్ ఎం. హనుమంతరావు పుష్కరాల ఆహ్వాన పత్రికను అందించడం జరిగినది. అదే విధంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కి పుష్కరాల ఆహ్వాన పత్రికను అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆర్.జె.సి రామకృష్ణా రావు ఆలయ ఈ ఓ మహేష్ వేదపారయనదార్ వైకుంఠ



# ఆరోగ్యం, ఆత్మవిశ్వాసానికి ఆటలు ముఖ్యం

**- జిల్లా క్రీడా సంఘం అధ్యక్షులు పంతకాని సమ్మయ్య**

కాటారం, మే 18 (విజన్ ఆంధ్ర) : ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడానికి, ఆరోగ్యంగా జీవించేందుకు ఆటలు, వ్యాయామం, యోగా ఎంతగానో ఉపకరిస్తాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా క్రీడా సంఘం అధ్యక్షులు, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం కాటారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరై, క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ వ్యూహంలో భాగంగా యువజన, క్రీడా శాఖ ఆధీనంలో వారోత్సవాలను కాటారం మండల కేంద్రంలోని టిడబ్ల్యూఆర్ఎస్ పాఠశాల మైదానంలో యువజన, క్రీడా వారోత్సవాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి అడ్డూరి బాబు సారధ్యంలో ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా యోగా, 2 కే రన్‌తో పాటు పలు క్రీడా పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా క్రీడా సంఘం అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య ముఖ్య అతిథిగా హాజరై యువత ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని




సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా చెస్ ఉపాధ్యక్షులు గంట దేవదాస్, ఎంపీడీవో అడ్డూరి బాబు, ఉప సర్పంచ్ కొండగొర్ల బానయ్య, పూర్ణచందర్ రావు, ఉదరి లక్ష్మణ్, గజ్జల రాజేందర్, క్రీడాకారులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు.

# యువశక్తి వికాసం ఉపాధి అవకాశాలే లక్ష్యం

**- యువశక్తి వికాసం ఉపాధి అవకాశాలే లక్ష్యం**

**- ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ వారోత్సవాలు ప్రారంభం...**

**- యోగ,ధ్యానం పై అవగాహన...**

**- ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్**

**- స్థానిక సర్పంచ్ మేదరి ప్రతాప్**

కారేపల్లి,మే18 (విజన్ ఆంధ్ర) : యువతలో శారీరక దృఢత్వాన్ని,క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని ఇంచార్జ్ ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యువజన క్రీడా వారోత్సవాల్లో భాగంగా సోమవారం మల్లెల రవీంద్ర




ప్రసాద్, ఎమ్మార్వో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు''మారథాన్'' ను నిర్వహించారు.అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో స్థానిక సర్పంచ్ మేదరి ప్రతాప్ తో కలిసి యోగ ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..యువతను మాదకద్రవ్యాలకు, చెడు అలవాట్లకు దూరం చేసి,భవిష్యత్తులో ఒలింపిక్స్‌లో తెలంగాణ నుంచి పతకాలు సాధించేలా క్రీడాకారులను తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని అన్నారు.ఈ 'ఫిట్ అండ్ యాక్టివ్' కార్యక్రమంతో మొదలైన 'యూత్ అండ్ స్పోర్ట్స్' (యువజన,క్రీడల) వారోత్సవాలు మే 23 వరకు కొనసాగుతాయనీ అన్నారు.కెరీర్ అండ్ స్కిల్ డెవలప్మెంట్,యువతలో నాయకుల లక్షణాలు,ప్లే అండ్ పార్టిసిపేట్ బిస్పోర్ట్స్ డే,సర్వ్ అండ్ సపోర్ట్‌బిల్డిన్ తెలంగాణ కోసం యువత,ఉద్యోగ సాధన వంటి కార్యక్రమాల్లో యువత,యువజన సంఘాలు,క్రీడా సంఘాలు, క్రీడాకారులు భాగస్వామి కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు రంజిత్ కుమార్,స్థానిక ఉప సర్పంచ్, అప్పాయిగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్, సర్పంచులు,స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో ...

## ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ 2K రన్

### – పరిగెత్తుతూ ఉత్సాహం నింపిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, మే18, (విజన్ ఆంధ్ర): దమ్మపేట ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా సోమవారం దమ్మపేట మండల కేంద్రంలో గల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ 2K రన్ కార్యక్రమాన్ని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక యువత, విద్యార్థులు, పోలీస్ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, విద్యా శాఖ తదితర అధికారులు, క్రీడాభిమానులు పాల్గొని ఉత్సాహంగా పాల్గొని పరిగెత్తారు. ఈ క్రమంలో ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ప్రతి ఒక్కరూ రోజూ వ్యాయామం, నడక, క్రీడలను జీవితంలో భాగంగా చేసుకోవాలని ఎమ్మెల్యే జారే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిని అభినందించి యువత చెడు వ్యాసనాల వైపు వెళ్లకుండా క్రీడల పై ఆసక్తి చూపాలని సూచించారు. మండలానికి ఒక క్రీడా మైదానం, క్రీడా వారోత్సవాల్లో భాగంగా ఏదొక ఒక ప్రతీ పంచాయతీ పరిధిలో నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి , ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎం.ఈ.ఓ జగపతి, ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కక్కిరాల రమేష్, కార్యదర్శి బండి అనంత కుమార్,ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## తాడిచర్లలో విషాదం:

## వడదెబ్బతో మహిళ దుర్మరణం

మల్హర్, మే 18 విజన్ ఆంధ్ర : మల్హర్ మండలంలోని తాడిచర్ల గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. వడదెబ్బ తగలడంతో గ్రామానికి చెందిన తిక్క రమ (55) అనే మహిళ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు.స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రమ ఇటీవల ఐకేపీ సెంటర్‌లో తన పొలం కోత అనంతరం వడ్లను పోశారు. అయితే, అనుకోకుండా కురిసిన వర్షాల వల్ల ఆ వడ్లు పూర్తిగా తడిసిపోయాయి. దీంతో తడిసిన వడ్లను ఆరబెట్టడానికి రమ తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రతిరోజూ ఉదయం నుండి సాయంత్రం వరకు తీవ్రమైన ఎండలో శ్రమిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం కూడా ఎండలో పని చేస్తుండగా ఆమెకు తీవ్రమైన వడదెబ్బ తగిలింది. ఒక్కసారిగా అక్కడే స్పృహ తప్పి పడిపోవడంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు ఆమెను హుటాహుటిన స్థానిక వైద్యుడికి చూపించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం భూపాలపల్లిలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యుల సూచన మేరకు హనుమకొండలోని మరో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ ఆమె సోమవారం తుదిశ్వాస విడిచారు. కష్టపడి పండించిన పంటను కాపాడుకునే క్రమంలో రమ ప్రాణాలు కోల్పోవడంతో ఆమె కుటుంబంలోనే కాకుండా, తాడిచర్ల గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

# ప్రమాదం సంభవించినప్పుడు ఎలా స్పందించాలో ఎన్ డి ఆర్ ఎఫ్ నేర్పిస్తుంది..!

### - అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి...!




మహాదేవపూర్ మే 18 (విజన్ ఆంధ్ర ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయ్ కుమార్ ఆదేశం మేరకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఇ. మాధవి ఆధ్వర్యంలో సోమవారం రోజున కాలేశ్వరం మెయిన్ ఘాట్లో అగ్నిమాపక శాఖ డిజాస్టర్ మేనేజ్మెంట్వారు ఫ్లడ్ డిజాస్టరూ మాక్ డ్రిల్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి హాజరై మాట్లాడుతూ ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించవలసిన నియమాలు ప్రజలను ఎలా కాపాడుకోవాలో తెలుసుకునే అవకాశం ఈ శిక్షణ ద్వారా ఇతరులకు సహాయం చేసే అవకాశం ప్రకృతి విపత్తులు జరిగిన సందర్భంలో ఎలా స్పందించాలో తెలుస్తుందని పేర్కొన్నారు, జిల్లా ఎస్పీ సంకీర్త మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు భవిష్యత్తులో సమాజాన్ని కాపాడే స్వచ్ఛంద సేవకులుగా ఎదగాలని ఈ శిక్షణ ద్వారా రాబోయే విపత్తులను నుండి ఎలా బయటపడాలో తెలియజేశారుకాటారం డిఎస్పీ సూర్యనారాయణ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అగ్నిమాపక సిబ్బంది విపత్తు నిర్వహణ వారిచే నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం భవిష్యత్తులో వాలంటీర్లకు సమాజంలో తోటి వారు ప్రమాదంలో ఉన్నప్పుడు విపత్తు నిర్వహణ ద్వారా ఎలా బయటపడాలో తెలియజేశారు మరియు మహదేవ్పూర్ ఎంపీడీవో రవీంద్రనాథ్ ఫైర్ ఆఫీసర్ ఎ. శ్రీనివాస్ ఇంకా ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లు ఎస్ఐలు మరియు వినయ్, రాజబాబు గౌడ్ విద్యార్థినీ విద్యార్థులువిచ్చేసి వరదల్లో ప్రమాదం జరిగినప్పుడు ఎలా కాపాడుకోవాలో మాకు డ్రిల్ గోదావరి నదిలో చేయడం జరిగింది దీనిలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొనీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సర్కారు భూములపై అక్రమాల ఆరోపణలు

### - స్పందించని రెవెన్యూ అధికారులపై బక్కని నర్సింహులు ఆగ్రహం

### - ప్రభుత్వ భూములు వెంటనే స్వాధీనం చేసుకోవాలని తహసీల్దార్‌కు లేఖ




షాద్‌నగర్, విజన్ ఆంధ్రా మే 18:-- ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించి విక్రయాలు జరుగుతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మండిపడ్డారు. ఈ మేరకు షాద్‌నగర్ తహసీల్దార్‌కు లేఖ రాసి ప్రభుత్వ భూములను వెంటనే స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు.

ఫరూక్‌నగర్ మండలం ఎలికట్ట గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 92/1లో ఉన్న ఎకరం మూడు గుంటల పోరంబోకు భూమికి షాబాద్ మండలం సర్దార్‌నగర్‌కు చెందిన వ్యక్తికి అక్రమంగా పట్టా మంజూరు చేశారని ఆరోపించారు. ఆ భూమిని ఎలికట్టకు చెందిన రామచంద్రయ్య, నారాయణ, మల్లేశం అనే వ్యక్తుల నుంచి కొనుగోలు చేసినట్లు చూపించి లావాదేవీలు జరిపారని తెలిపారు. అదేవిధంగా సర్వే నంబర్ 140లో ఉన్న 12.03 ఎకరాల ప్రభుత్వ భూమిని షాబాద్‌కు చెందిన ఓ వ్యాపారికి విక్రయించారని ఆరోపించారు. ఈ విషయంపై గత ఫిబ్రవరి 20న అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. అక్రమంగా పట్టా పొందిన గోపాల్ మృతి చెందగా...అతని కుమారులు సిద్ధిలింగం, రాజలింగం, వెంకటేష్ పేర్లకు విరాసత్ చేశారని పేర్కొన్నారు. వెంకటేష్ అనుమానం రాకుండా అక్కడ షెడ్ ఏర్పాటు చేసి వ్యవసాయం చేస్తున్నట్లు చూపిస్తున్నాడని ఆరోపించారు. షాబాద్--షాద్‌నగర్ ప్రధాన రహదారి సమీపంలో ఉన్న ఈ భూమి విలువ సుమారు రూ.3 కోట్లు ఉంటుందని బక్కని నర్సింహులు తెలిపారు. వెంటనే విచారణ జరిపి అక్రమ పట్టాలను రద్దు చేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని ప్రజా అవసరాలకు వినియోగించాలని అధికారులను కోరారు.

# రంగారెడ్డి జిల్లాలో అగ్ని ప్రమాదాలపై మాక్ ఎక్సర్‌సైజ్

### - తిమ్మాపూర్ ఐఓసీఎల్‌లో విపత్తు నిర్వహణ విన్యాసాలు

### - ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహణ



షాద్ నగర్, విజన్ ఆంధ్రా మే18: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా "విపత్తు నిర్వహణ--2026" కార్యక్రమంలో అగ్ని ప్రమాదాలపై మాక్ ఎక్సర్‌సైజ్‌ను రంగారెడ్డి జిల్లా తిమ్మాపూర్‌లోని ఐఓసీఎల్ ప్రాంగణంలో సోమవారం అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రభుత్వ శాఖలు, జిల్లా యంత్రాంగం, సహాయక బృందాలు ఎలా స్పందించాలనే అంశంపై ప్రత్యక్ష విన్యాసాలు చేపట్టారు.

ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి హాజరై వివిధ డెమోలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో శాఖల మధ్య సమన్వయం, వేగవంతమైన స్పందన, సహాయక చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు ఇలాంటి మాక్ డ్రిల్లులు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ముందస్తు ప్రణాళికతో అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు.

అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధానాలు, బాధితులకు ప్రాథమిక చికిత్స అందించే పద్ధతులను అధికారులు ప్రత్యక్షంగా ప్రదర్శించారు. అలాగే రెస్క్యూ బృందాలు ఉపయోగించే పరికరాలు, అత్యవసర పరిస్థితుల్లో అమలు చేసే సహాయక చర్యలపై అవగాహన కల్పించారు. మాక్ డ్రిల్ ద్వారా విపత్తు నిర్వహణలో ఉన్న లోపాలను గుర్తించి స్పందన వ్యవస్థను మరింత బలోపేతం చేయవచ్చని అధికారులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు కూడా అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ జాగ్రత్త చర్యలను వివరించారు.

ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లోని విపత్తు నిర్వహణ అధికారులు జూమ్ మీటింగ్ ద్వారా మానిటరింగ్ చేశారు. కార్యక్రమంలో షాద్‌నగర్ ఆర్డీఓ సరిత, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి మురళి మనోహర్ రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, ఐఓసీఎల్ అధికారులు, పోలీసు అధికారులు, ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రికి స్వాగతం పలికిన పుష్పావతి యాదవ్

తిరుపతి,మే 18: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, తిరుపతి జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ కు రేణిగుంట విమానాశ్రయంలో సోమవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ రాష్ట్ర నేత పుష్పావతి యాదవ్ ఘనంగా స్వాగతం పలికారు. మంత్రికి శాలువాతో సత్కరించి తిరుమల శ్రీవారి ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు, టిడిపి రాష్ట్ర నేతలు బుల్లెట్ రమణ, కృష్ణ యాదవ్ లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుంభం సహకారంతో భగీరథ నూతన పైపు లైను పనులు ప్రారంభం

### -కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్



భువనగిరి మే 18(విజన్ ఆంధ్ర) : భువనగిరి పట్టణంలోని 22వ వార్డు పరిధిలోని న్యూ రామ్ నగర్లో, నూతనంగా ఇండ్ల నిర్మాణం అయిన ప్రాంతంలో గత కొన్ని సంవత్సరాల నుండి మిషన్ భగీరథ పైపు లైను లేదని ,గత వారంఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే పనులను ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. ఇట్టి పనులను మునిసిపల్ చైర్ పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ మరియు వైస్ చైర్ పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు ప్రారంభించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదేశానుసారం పట్టణంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నామని, ప్రజలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు మరియు స్థానికులు చల్ల కిషోర్, పుల్ల శివ, భుషపక బిక్షపతి, జాలిగం శివ, శివతేజ, శ్రీనివాస్ చారి, దినేష్, సంతోష్ సిబ్బంది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు అప్రైజర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షు లుగా శ్రీరాముల గంగాధర్

జన్నారం, మే 18 (విజన్ ఆంధ్ర) : డిసిసి బ్యాంకు అప్రైజర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా శ్రీ రాముల గంగాధర్ నియమితులయ్యారు. తెలం గాణ రాష్ట్ర జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అప్రైజ ర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా జన్నారం మండలంలోని పోనకల్ గ్రామ వాసి శ్రీరాముల గం గాధర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా సో మవారం రోజున హైదరాబాద్ లోని బిసి భవన్ లో అల్ బ్యాంకు అప్రైజర్ రాష్ట్ర అధ్యక్షులు రాంబా బు, సెక్రటరీ రాఘవ చారిలు గంగాధర్ ను సన్మా నించి నియామక పత్రాన్ని అందజేశారు. అదేవిధం గా కార్యదర్శిగా శివకుమార్, కోశాధికారిగా ప్రభా కర్, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా కృష్ణమా చారి, ఆంజనే యులను నియమించారు. ఈ కార్యక్రమంలో అఖి ల భారత విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాధం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# మాటలు తప్ప చేతలు లేవు!

## -దాసరి పాండు



భువనగిరి మే 18(విజన్ ఆంధ్ర) : రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు తప్ప చేతలు లేవని తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు దాసరిపాండు అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని స్థానిక స్థానిక శాసనసభ్యులు "ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్" లో పిఏకి వినతిపత్రం ఇచ్చి మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చే ముందు ఆశ వర్కర్లు సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న సందర్భంగా టిఆర్ఎస్ ప్రభుత్వం మీ సమస్యలు పట్టించుకోవడంలేదని, పరిష్కారం చేయలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మీ సమస్యలు పరిష్కారం చేస్తామని, నెలవారీగా ఫిక్స్ వేతనం నిర్ణయిస్తామని ,వేతనం ప్రతి నెల వేతనం చెల్లిస్తామని ,కార్మిక చట్టాల అమలు చేస్తామని ,కనీస వేతనాలు అమలు చేస్తామని, అధికారుల వేధింపులు ఆపుతామని, నాణ్యమైన డ్రెస్ ఇస్తామని ,అదనపు పనులు చెప్పమని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని అనేక మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత నేటికీ ఏ ఒక్క సమస్య పరిష్కారం చేయలేదని ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పని భారం పెరిగిందని , అధికారుల వేధింపులు పెరిగినాయని, సమ్మె సందర్భంగా వచ్చి మాట్లాడిన ఎమ్మెల్యేలు, మంత్రులు కనబడతలేరని, సమస్యలు పట్టించుకోవడంలేదని, కేవలం మాటలను తప్ప చేత చేయడానికి చేతన గాని ఈ రాష్ట్ర ప్రభుత్వమని ,చిత్తశుద్ధి ఉంటే ఉ ంటే ఇప్పటికైనా ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని, వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు . ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ ,తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కసగోని లలిత ,నాయకురాలు పుష్ప ,లక్ష్మి పాల్గొన్నారు

# కొద్ది నిమిషాల నిర్లక్ష్యం.. కొంపలు ముంచుతోంది!



**- ఎక్కడ పడితే అక్కడ రోడ్డు దాటితే ప్రాణాలకే ముప్పు: మేడ్చల్ ట్రాఫిక్ పోలీసుల హెచ్చరిక!**

**- సుచిత్ర - కల్లకల్ ఆరు లేన్ల విస్తరణ పనుల నేపథ్యంలో పెరుగుతున్న ప్రమాదాలు.. ఇటీవల ఇద్దరు మృతి, ఐదుగురికి గాయాలు.. 'యూ-టర్న్' మాత్రమే వాడాలని విజ్ఞప్తి**

పేట్ బషీరాబాద్, మే 18 (విజన్ ఆంధ్ర): సుచిత్ర జంక్షన్ నుండి కల్లకల్ గ్రామం వరకు ప్రస్తుతం వేగంగా సాగుతున్న 6 లేన్ల జాతీయ రహదారి విస్తరణ పనుల నేపథ్యంలో వాహనదారులు, పాదచారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని మేడ్చల్ ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. రహదారి పనులు జరుగుతున్నందున, ప్రజల భద్రతను దృష్ట్యా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని మేడ్చల్ ట్రాఫిక్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (రాఖా) ఒక ప్రకటనలో అత్యవసర విజ్ఞప్తి చేశారు.

నిమిషాల కాలం కోసం.. నిలువునా ప్రాణాల మీదికి!

ఇటీవలి కాలంలో ఈ రహదారిపై సురక్షితం కాని ప్రాంతాల్లో, అనధికారికంగా రోడ్డు దాటేందుకు ప్రయత్నించి ఘోర ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ?ఈ ప్రమాదాల్లో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ఐదుగురు తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలయ్యారు. ?ముఖ్యంగా మేడ్చల్ టౌన్ నుండి డబీల్‌పూర్ రోడ్డు వరకు ఉన్న డివైడర్ ఎత్తు తక్కువగా ఉండటాన్ని ఆసరాగా చేసుకుని, స్థానికులు, పాదచారులు తమ ఇష్టానుసారంగా రోడ్డు దాటుతున్నారు. కొద్ది నిమిషాల సమయాన్ని ఆదా చేసుకోవాలనే తాపత్రయంతో ఇలాంటి ప్రాణాంతక చర్యలకు పాల్పడవద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు. కేవలం పోలీసులు సూచించిన అధికారిక యూ-టర్న్, సురక్షిత మార్గాల ద్వారా మాత్రమే రోడ్డు దాటాలని స్పష్టం చేశారు.

?రాత్రి వేళల్లో ముందస్తు చర్యలు -- చీనాూ× దృష్టికి సమస్య

?రాత్రి సమయాల్లో ఈ మార్గంలో ప్రమాదాల తీవ్రత ఎక్కువగా ఉ ంటున్న నేపథ్యంలో మేడ్చల్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ?చీకటిలోనూ వాహనదారులకు రోడ్డు స్పష్టంగా కనిపించేలా రహదారి పొడవునా రాత్రి పూట మెరిసే రిఫ్లెక్టివ్ టేపులను (=వ-టశ్రీవవ్‌ఱజవ ఖుజూవం) ఏర్పాటు చేశారు. అదేవిధంగా, ఇక్కడి డివైడర్ల ఎత్తు పెంచడం, ఇతర శాశ్వత భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడంపై జాతీయ రహదారుల సంస్థ (చీనాూ×) అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు మేడ్చల్ ట్రాఫిక్ ఎస్హెచ్ఓ తెలిపారు. ప్రజలంతా ట్రాఫిక్ నియమాలను పాటించి, తమ అమూల్యమైన ప్రాణాలను కాపాడుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# ప్రత్యేక ఆకర్షణగా మే పుష్పాలు...

బోధన్, మే 18(విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని ఆజం గంజ్ ప్రాంతంలో నివసిస్తున్న పి. నాగభూషణం ఇంట్లో ప్రతి సంవత్సరం వలె ఈ ఏడాది మే నెలలో వికసించే మే పుష్పాలు ప్రత్యేక ఆకర్షణగా స్థానికులను ఆకట్టుకుంటున్నాయి. వేసవి తీవ్రత మధ్య ఎర్రటి అందమైన పూలతో చెట్లు నిండిపోవడం చూసేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు.

ప్రతి ఏడాది మే నెల రాగానే ఈ చెట్లు పుష్పాలతో కళకళలాడుతూ ప్రకృతి ప్రేమికులను అలరిస్తున్నాయి. ప్రత్యేకమైన ఈ పూల అందాన్ని చూసేందుకు పరిసర ప్రాంతాల ప్రజలు కూడా తరలివస్తున్నారు. ప్రకృతి అందాలను కాపాడుకోవాలని, ప్రతి ఇంట్లోనూ ఇలాంటి మొక్కలను పెంచాలని స్థానికులు సూచిస్తున్నారు. ఈ సందర్భంగా పి. నాగభూషణం మాట్లాడుతూ, "ఈ మే ఫ్లవర్ చెట్టు ప్రతి సంవత్సరం మే నెలలో పూసి ఇంటి వాతావరణాన్ని ఆహ్లాదకరంగా మారుస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రకృతిని ప్రేమించి మొక్కలు నాటాలని తెలిపారు. ప్రస్తుతం బోధన్ పట్టణంలో ఈ మే ఫ్లవర్ పూలు ప్రత్యేక చర్చనీయాంశంగా మారాయి.



## నీటి సరఫరాలో అంతరాయం...

బోధన్, మే18 (విజన్ ఆంధ్ర)బోధన్ పట్టణంలో నాలుగు రోజుల పాటు నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బొడ్డపల్లి వద్ద మెయిన్ ట్రంక్లో మరమ్మత్తు పనుల కారణంగా, మిషన్ భగీరథ బల్క్ వాటర్ సరఫరా 19 నుంచి 22 తేదీల వరకు 4 రోజులు నిలిపివేయడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా బోధన్ పట్టణంలోని (వీరేశలింగం, గంజ్ ట్యాంక్ ఏరియాలలో 19న, రాకాసిపేట్ మునిసిపాలిటి ట్యాంక్ ఏరియా 20న, బీటి నగర్, జలాల్ బుఖారీ ట్యాంక్ ఏరియా 21న, శక్కర్ నగర్ ట్యాంక్ ఏరియా 22న నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. బోధన్ పట్టణ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఇతర సమాచారానికి ముకయ్యార్ (ఏఈ) 81211 96885, రఫీ (ఎఫ్బిఒ) 93811 95105 లను సంప్రదించాలన్నారు.

## గోవుల అక్రమ రవాణా ను అరికట్టాలి...



బోధన్, మే 18(విజన్ ఆంధ్ర) : బోధన్ మండల విశ్వ హిందూ పరిషత్, భజరంగ్ దళ్ గోసేవ-గోరక్ష విభాగం ఆధ్వర్యంలో సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో విజయకుమారి, ఏసీపీ శ్రీనివాస్ లను మర్యాద పూర్వకంగా కలిశారు. రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా గోవుల అక్రమ రవాణాను అరికట్టాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో గోవులను అక్రమంగా వధిస్తున్నారనే సమాచారం తమకు అందుతోందని నాయకులు తెలిపారు. హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎలాంటి చర్యలు జరిగినా సహించబోమన్నారు. గోవుల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోసేవ-గోరక్ష విభాగం నాయకులు, విశ్వ హిందూ పరిషత్, భజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భద్రాచలం డిగ్రీ కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరం



బూర్గంపాడు మండలం ప్రతినిధి మే 18 (విజన్ ఆంధ్ర ) : విద్యా వారోత్సవాల ముగింపు సందర్భంగా సిపిడి హాల్ను మరియు డిగ్రీ కళాశాల అభివృద్ధికి తోడ్పడుతున్న దాతలకు భద్రాచలం డిగ్రీ కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది అందులో భాగంగా మదర్ ఎన్జీవో మాగంటి వెంకటేశ్వరరావును ఘనంగా సన్మానించి సన్మాన సభలో కళాశాల ప్రిన్సిపల్ మిల్లన్ మాట్లాడుతూ మాగంటి వెంకటేశ్వరరావు గారు విద్యారంగానికి చేస్తున్న కార్యక్రమాలను అభినందిస్తూ తమ కళాశాలకు నా సర్టిఫికెట్ సందర్భంలో కళాశాల బ్యూటిఫికేషన్ అందించటమే కాకుండా ఇంటర్నల్ పెయింట్స్ వేయటం లో ఎంతో సహకరించాలని కొని ఆడుతూ ముందు ముందు కళాశాల అభివృద్ధి కొరకు సహకరించాలని కోరారు ఈ సందర్భంగా మదర్ ఎన్జీవో మాగంటి వెంకటేశ్వరను అభినందించారు అలాగే అభివృద్ధి కోసం సహకరించాలని ప్రిన్సిపల్ కోరారు మదర్ ఏంజిఓ మాట్లాడుతూ బాగా చదివి మంచి మార్కులు సాధించి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ మిల్లన వైస్ ప్రిన్సిపాల్ హబీల తర్వాత అసిస్టెంట్ ప్రొఫెసర్ రాగసుమ హిమజ రాంబాబు కిరణ్ కుమార్ రాములు బోధన సిబ్బందులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## కోయగూడెం ఓ.సి.లో మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్ కార్యక్రమం నిర్వహణ

టేకులపల్లి మే 18 (విజన్ ఆంధ్ర). ఇల్లందు ఏరియాలోని కోయగూడెం ఉపరితల గనిలో సోమవారం రోజున మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోయగూడెం ఓ.సి. ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. గోవిందరావు అధ్యక్షత వహించగా, ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ వి. కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి సంస్థ 2025-26 ఆర్థిక సంవత్సరంలో సాధించిన విజయాలు, 2026-27 సంవత్సరానికి నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాలు, ఉత్పాదకత పెంపు, సంస్థలో వినియోగంలో ఉన్న యంత్రాల పనితీరు, ఉత్పత్తి వ్యయం, ఇల్లందు ఏరియా భవిష్యత్ ప్రణాళికలు, అలాగే కార్మికులకు సంస్థ అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సిన అవసరాన్ని మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్ సమావేశంలో ప్రస్తావించారు. యంత్రాల పని గంటలను పెంచాలని, వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయాలని, ప్రమాదరహితంగా సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని సూచించారు. అనంతరం ఉద్యోగుల నుంచి కార్యక్రమానికి సంబంధించిన సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో



ఎస్.ఓ. టు జి.ఎం. రామస్వామి, డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం, డీజీఎం ఐ.ఇ.డి. ప్రభాకర్ రావు, డీజీఎం ఏరియా వర్క్షాప్ నాగరాజు నాయక్, క్వాలిటీ మేనేజర్ రామదాస్, జూనియర్ అకౌంటెంట్ జగదీశ్, ఐటీ మేనేజర్ ఆర్. చైతన్య, కే.ఓ.సి. గని మేనేజర్ పి. శ్రీనివాస్, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, ప్రతినిధ్య సంఘం నుంచి బి. నాగేశ్వరరావు, సంక్షేమ అధికారులు, ఇతర అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు అని అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు.

# వైన్స్ పర్మిట్ రూమ్ లో వ్యక్తి మృతి

## శవంతో కుటుంబ సభ్యుల ధర్నా

పెద్ద శంకరంపేట్: మే 18:విజన్ ఆంధ్ర: మెదక్ జిల్లా పెద్దశంకరంపేట్ మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట పట్టణంలోని శంకరంపేట వైన్స్ సిట్టింగ్ రూమ్ లో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే సంగారెడ్డి జిల్లా నిజాంపేట మండలం బాచపల్లి గ్రామానికి చెందిన ఎర్రోళ్ల అశోక్ )40) ఆదివారం సాయంత్రం శంకరంపేట వైన్స్ లో మందు తీసుకొని పర్మిట్ రూంలో మద్యం సేవించి అకస్మాత్తుగా మరణించడంతో పెద్ద శంకరంపేటలో కలకలం రేపింది. మృతికి వైన్ షాప్ యాజమాన్యమే కారణమని వైన్స్ ముందు శవాన్ని పెట్టి మృతుని బంధువులు ధర్నాకు దిగారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఏ ఎస్ఐ చంద్రమోహన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ



చేపడుతున్నారు. శంకరంపేట వైన్స్ ప్రధాన రహదారిపై ఉండడంతో వాహన చోదకులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుమార్లు ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైన్స్ పర్మిట్ రూంలోనే మద్యం సేవించడం వెంటనే అక్కడికక్కడే వ్యక్తి మృతి చెందడం పట్ల పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి... ఆర్డీఓ విజయకుమారి...

బోధన్, మే 18(విజన్ ఆంధ్ర) : బోధన్ ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:30 వరకు నిర్వహించిన డివిజనల్ ప్రజాపాలన కార్యక్రమంలో ఆర్డీఓ ఎం.విజయ కుమారి అన్ని శాఖల డివిజనల్ స్థాయి అధికారులతో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం చేపట్టారు. మొత్తం భూ సమస్యలు మొదలుకొని, మునిసిపల్, ఇరిగేషన్, విద్యుత్తు, కుల భాగీష్కరణ, టాక్స్, గృహ నిర్మాణం, సీనియర్ సిటిజన్ వరకు కలిపి, 10 దరఖాస్తులు నమోదు అయ్యాయి. ఈ సందర్భంగా ఆర్డీఓ విజయ కుమారి ప్రజా పాలనలో వచ్చిన సమస్యలని త్వరిత గతిన పరిష్కరించేలా అధికారులను ఆదేశించి, అర్జీ దారులకు భరోసా ఇచ్చారు. అంతే కాకుండా డివిజనల్ ప్రజాపాలన సదుపాయాన్ని ప్రతి సోమవారం ఉదయం సమయాలలో డివిజన్ ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవటానికి, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## పీచరలో ముదురుతున్న చేపల చెరువుల వివాదం

నిర్మల్, మే 18. ( విజన్ ఆంధ్ర ) : నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలం పీచర గ్రామంలో ముదిరాజ్ లకు గూండ్ల కులస్తులకు మధ్య తలెత్తిన చేపల చెరువుల వివాదం చిలికి చిలికి గాలివానలా మారుతోంది. జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం ఈరోజు సోమవారం మండలకేంద్రంలో ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఈరోజు గ్రామంలోని ముదిరాజులు ఒకవైపు మిగితా కులస్తులంతా మరోవైపు విడిపోయి ముదిరాజ్ లతో పాటు జిల్లా మత్స్యశాఖ ఎడి గారు, సోన్ సీఐ గోవర్ధన్ రెడ్డి గారు , ఎస్ఐ శ్రావణి గారు పోలీసులు తహసీల్దార్ కార్యాలయంలో వేచి చూసి మిగితా గ్రామస్తులు నిర్మల్ కలెక్టర్ కార్యాలయంకు వెళ్లారని తెలియడంతో ఉన్నతాధికారులు వెనుదిరిగారు. హైకోర్టు పీచర గ్రామ ముదిరాజ్ లను మత్స్యకారులుగా గుర్తించి తీర్పునివ్వడంతో సొసైటీ ఏర్పడి వివాదం చెలరేగడంతో ఉన్నతాధికారులకు తలనొప్పిగా మారింది.



## గోదావరి విపత్తులపై అవగాహన సదస్సు



బూర్గంపాడు మండల ప్రతినిధి మే 18 (విజన్ ఆంధ్ర) : గోదావరి విపత్తులపై బూర్గంపహాడ్ మండల కేంద్రంలో అవగాహన సదస్సు లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ బూర్గంపహాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చీణ=ఖీ మరియు ుాణ=ఖీ బృందాల ఆధ్వర్యంలో వరదల, ప్రకృతి విపత్తుల పై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ అంకిత్ (ఎంపీడీఓ) జమాలరెడ్డి , (ఏఈ) చారి బూర్గంపహాడ్ సర్పంచ్ మంద నాగరాజు , మొరంపల్లి బంజర్ సర్పంచ్ బొర్రా సుభద్ర పోలవరం సర్పంచ్ బొల్లి నిరోషా , కోయగూడెం సర్పంచ్ కుంజా కొండమ్మ , పినపాక పంచాయితీ కార్యదర్శి విజయ్ , (ూాూ) మేడం పాల్గొన్నారు.

## వివోఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలి: అల్లి దేవేందర్

చేవెళ్ల, మే 18 (విజన్ ఆంధ్ర) : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసి వివోఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అల్లి దేవేందర్ అన్నారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఐకెపి వివోఏలు సోమవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్, ఐకెపి వివోఏ మండల సలహాదారు చంద్రశేఖర్ మాట్లాడుతూ... వివోఏల సమస్యల పరిష్కారానికి అనేకసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడం బాధాకరమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 28 నెలలు పూర్తయినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో ఒక్కదాన్నీ అమలు చేయలేదని విమర్శించారు. వివోఏలకు నెలకు రూ.26 వేల కనీస వేతనం నిర్ణయించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, అర్హులైన వారికి సీసీలుగా పదోన్నతులు ఇవ్వాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయడంతో పాటు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ




కార్యక్రమంలో ఐకెపి వివోఏల సంఘం చేవెళ్ల మండల అధ్యక్షురాలు కవిత, ప్రధాన కార్యదర్శి ఆలూరు ప్రమీల, కోశాధికారి జ్యోతితో పాటు శంకర్, సుజాత, ప్రేమలత, అమృత, నిర్మల, సల్మా, అస్రాబేగం, లలిత, స్వప్న, హేమలత, కవిత, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ను కేంద్ర మంత్రి పదవి నుంచి తొలగించాలి

### - పదవిలో కొనసాగితే కేసును తప్పుదోవ పట్టించే అవకాశం ఉంది :పాలమాకుల జంగయ్య

చేవెళ్ల,సెప్టెంబర్ 18 (విజన్ ఆంధ్ర): మహిళలపై జరిగే దారుణాలపై కేంద్ర ప్రభుత్వం కఠినంగా స్పందించాలని, నిందితులకు తక్షణమే శిక్ష విధించేలా చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్ చేశారు. చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో సోమవారం సిపిఐ పార్టీ మండల కౌన్సిల్ సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి కె. రామస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ... కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథకు సంబంధించిన కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారించి వెంటనే తగిన శిక్ష అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. బండి సంజయ్ కేంద్ర మంత్రి పదవిలో కొనసాగితే కేసును తప్పుదోవ పట్టించే అవకాశముందని, అందువల్ల ఆయనను వెంటనే పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. 'బేటీ పడావో--బేటీ బచావో' అనే నినాదం ఇచ్చే నాయకులు మహిళల గౌరవాన్ని కాపాడేలా



ప్రవర్తించాల్సిన బాధ్యత ఉందన్నారు. అత్యాచారానికి గురైన యువతిపై చేసిన వ్యాఖ్యలు అనుచితమని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. ప్రభులింగం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల సత్యనారాయణ, మండల కార్యదర్శి ఎం. సత్తిరెడ్డి, ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్, ఎన్ఎఫ్ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, గీత పనివాళ్ల సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్, కౌన్సిల్ సభ్యులు పాపయ్య, పెంటయ్య, బండ ఎలీషా, సాయిలు, పోచయ్య, మల్లేష్, వినోద్, లలిత, మీనాక్షి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెళ్ళికి అండగా...

### - ఇచ్చిన మాట నిలబెట్టుకున్న గ్రామ సర్పంచ్ షబానాజ్ బేగం మహబూబ్ పటేల్



అందోల్ /సంగారెడ్డి మే 18 (విజన్ ఆంధ్ర ): గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చారు.రాయికోడ్ మండలం మామిడిపల్లి గ్రామ సర్పంచ్ షబానాజ్ బేగం మహబూబ్ పటేల్. గ్రామానికి చెందిన హంజా పటేల్ కుమార్తె రెహానా బేగం వివాహానికి తన వంతు సహాయం కింద ఆడపడుచు కానుక రూపంలో రూ''11,116/- ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాబర్ పటేల్,బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు హాసన్ పటేల్,నాయకులు చాకలి శంకర్,కత్తెర సతీష్, రవి,సాజిద్,మహుముద్,కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విచారణ సజావుగా సాగాలంటే కేంద్రమంత్రి బండి సంజయ్ ని వెంటనే బర్తరఫ్ చేయాలి

### - తప్పు చేయకుంటే తొమ్మిది రోజులు ఎందుకు దాచి పెట్టారు
### - హుస్నాబాద్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో
### - మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 18 : కేంద్ర మంత్రి బండి సంజయ్ కొడుకు పోక్సో కేసును నిష్పాక్షిక విచారణ కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ బర్త్ రఫ్ చేయాలని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ బేటీ బచావో.బేటీ పఢావో అంటున్నారు కేవలం నినాదాలకే పరిమితమైతే న్యాయం జరగడం లేదన్నారు.బహుశా భారతదేశంలో మొట్టమొదటిసారి ఒక కేంద్ర మంత్రి కొడుకు మీద లుకౌట్ నోటీస్ ఇచ్చే పరిస్థితి వచ్చిందని,కేంద్ర మంత్రిని ఇవాళ మీరు బర్తరఫ్ చేయకపోతే ఇక్కడ విచారణ సజావుగా జరిగే పరిస్థితి లేదన్నారు.ఆ తప్పు చేసిన కొడుకుని ఎవరు తొమ్మిది రోజులు కేంద్ర మంత్రి సంజయ్ దాచిపెట్టారని ప్రశ్నించారు.

ఇలాంటి వ్యక్తులు పదవుల్లో కొనసాగడం అది తెలంగాణకే కాదు, భారతదేశానికి కూడా అవమానకరమని మైనర్ బాలికకు అన్యాయం చేసింది కేంద్ర మంత్రి కొడుకైతే, మైనర్ బాలిక తల్లిదండ్రుల్ని



భయభ్రాంతులకు గురిచేసింది స్వయంగా కేంద్ర మంత్రి అన్నారు.బండి సంజయ్ పిలిచి, బెదిరించి, వాళ్లను మరి ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేసినారని,ఇంత తీవ్రమైన కేసును నీరుగార్చే ప్రయత్నం చేసింది ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.హనీ ట్రాప్ అని, మీడియాను మనీ ట్రాప్ లో వేసి, మీడియాను గొంతు నొక్కి, వాళ్లను కూడా వార్తలు రానీయకుండా ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి ఇద్దరూ కలిసి చేశారన్నారు.ఖచ్చితంగా కేంద్ర మంత్రిని వెంటనే బర్తరఫ్ చేయాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.లేకపోతే ఆడపిల్లలకు న్యాయం జరగదు అన్నారు.ఈ కార్యక్రమాల్లో కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రంలో లారీలు లేక రైతుల ఇబ్బందులు

### - సొంత వాహనాలతోనే ధాన్యం తరలింపు



చౌటకూర్ మే 18 ( విజన్ ఆంధ్ర) :- మండల పరిధిలో వివిధ గ్రామాల్లో [illegible] వరి కొనుగోలు కేంద్రాల్లో లారీలు అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాల్సిన బాధ్యత అధికారులపై ఉండగా, రోజుల తరబడి లారీలు రాకపోవడంతో రైతులే తమ సొంత ట్రాక్టర్లు, ఇతర వాహనాలను ఏర్పాటు చేసుకుని ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలిస్తున్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద ఇప్పటికే భారీగా వరి బస్తాలు పేరుకుపోయి ఉండటంతో వర్షాలు పడితే ధాన్యం తడిసిపోతుందనే ఆందోళన రైతుల్లో నెలకొంది. ఈ పరిస్థితుల్లో ఆలస్యం చేయకుండా ధాన్యాన్ని మిల్లులకు చేర్చేందుకు రైతులు అదనపు ఖర్చులు భరిస్తూ సొంత వాహనాలను వినియోగిస్తున్నట్లు తెలిపారు.ఒకవైపు రవాణా ఖర్చులు పెరగడం, మరోవైపు కూలీల వ్యయం అధికమవడంతో రైతులకు ఆర్థిక భారం మరింత పెరుగుతోందని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం రైతుల కోసం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన లారీలు ఏర్పాటు చేసి, ధాన్యాన్ని వేగంగా రైస్ మిల్లులకు తరలించేలా



# చౌట్కూరు గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

## - అన్నదాతల అవగాహన కార్యక్రమం

చౌటకూర్ మే 18 ( విజన్ ఆంధ్ర ) :- మండలం కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు పంటల సాగు, ఎరువుల వినియోగం, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాలను సాగు చేయడం ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. అలాగే సాగునీటిని ఆదా చేయడం ద్వారా భావితరాలకు నీటి వనరులను సంరక్షించడంతో పాటు ప్రకృతి పరిరక్షణకు తోడ్పడవచ్చని సూచించారు. పంట మార్పిడి పద్ధతులను పాటించడం వల్ల నేల సారవంతం పెరిగి అధిక దిగుబడులు సాధించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు డా. వి. హేమలత, డా. ఎ. నిర్మల, మండల వ్యవసాయాధికారి టి. ప్రవీణ్, మండల వ్యవసాయ విస్తరణాధికారి దత్తు, గ్రామ సర్పంచ్ పార్కాల రామ్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే రైతులు మాణిక్యరెడ్డి, జనార్ధన్, మల్లికార్జున్ గౌడ్, రాములు, సాయిలు, రాజేశ్వర్ తదితరులు హాజరయ్యారు.

# అస్బస్టస్ హిల్స్ కాలనీ అధ్యక్షుడిగా నరేష్ ముదిరాజ్

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) మే 18: ఆస్బెస్టస్ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గా నరేష్ ముదిరాజ్ మరోమారు గెలుపొందారు. కాలనీ వెల్ఫేర్ ఎన్నికలు ఆదివారం నిర్వహించగా కాలనీ ఓటర్లు తమ ఓటు హక్కును వినియూగించుకున్నారు. నరేష్ ప్యానల్ వర్సెస్ నాగేశ్వరవు ప్యానెల్ అభ్యర్థులు పోటీ చేయగా నరేష్ ప్యానల్ అభ్యర్థులు ఘూనా విజయం సాధించారు. అధ్యక్షుడు గా ఏం.నరేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు గా నర్సింహులు, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హుస్సేన్, కోశాధికారి టి.పుష్ప, సహాయ కార్యదర్శి ఏం.ఏ.రఫిక్ లు గెలుపొందినట్లు ఎన్నికల నిర్వహణ అధికారులు ప్రకటించి వారికి పత్రాలను అందజేశారు.

### నరేష్ ప్యానల్ అభ్యర్థులకు నేతల శుభాకాంక్షలు..

అస్బస్టస్ కాలనీ ఎన్నికల్లో గెలుపొందిన నరేష్ ప్యానల్ అభ్యర్థులను పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. పాపిరెడ్డి నగర్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింహులు ముదిరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ పేర్ని ధర్మరావు, కోశాధికారి కిరణ్ నేతలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రజల ఆరోగ్య సంరక్షణకు వేదికలు

### రెడ్లరేపాక సర్పంచ్.దేశబోయిన బాలస్వామి యాదవ్

యాదాద్రి మే 18 వలిగొండ (విజన్ ఆంధ్ర) ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రజల ఆరోగ్య సంరక్షణకు వేదికలు కావాలని రెడ్ల రేపాక సర్పంచ్ దేశబోయిన బాలస్వామి యాదవ్ తెలిపారు సోమవారం మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామపంచాయతీ వద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఊపిరితిత్తుల వ్యాధి నివారణకు సంబంధించిన హెల్త్ క్యాంపును ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అందిస్తున్న వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు ధూప పానం మానేయడం. కాలుష్యం దుమ్ముకు దూరంగా ఉండడానికి మాస్క్ ధరించాలని.క్రమం తప్పకుండా.ప్రాణాయమం.శ్వాస వ్యాయమాలు చేయాలన్నారు పండ్లు కూరగాయలతో కూడిన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఊపిరితిత్తుల వ్యాధులను సమర్థవంతంగా నివారించవచ్చునని. ఊపిరితిత్తులను ఆరోగ్యంగా వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవాలని సూచించారు అనంతరం డాక్టర్లు మాట్లాడుతూ ఊపిరితిత్తులకు సంబంధించిన రక్త నమూనాలు. ఎక్స్-రే.బీపీ షుగర్.ఎస్టిఐ. పరీక్షలు నిర్వహించి. మందులు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. హెల్త్ క్యాంపును. పిఓఎన్ టి ఈ వి . డాక్టర్ వంశీకృష్ణ. ఆకస్మిక తనిఖీ నిర్వహించారు



ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కాజా. డాక్టర్ తేజస్విని. సిహెచ్ఓ అశోక్.పంచాయతీ కార్యదర్శి నవనీత. ఎస్టిఎస్ జానకి. సెకండ్ ఏఎన్ఎం ఊదరి లక్ష్మి. ఆశా కార్యకర్తలు ఫాలోజు సంతోష. బద్దం మంగమ్మ. కందుల ఊర్మిళ. దుబ్బ పద్మ. పూర్మ చంద్రకళ. చామంతి. ఉపేంద్ర. వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

# తిరుపతి ని డ్రగ్స్ రహిత నగరంగా తీర్చిదిద్దాలి...

### యువతను గంజాయి, డ్రగ్స్ బారిన పడకుండా కాపాడుదాం...

### జనసేన పార్టీ తిరుపతి నగర అధ్యక్షులు రాజారెడ్డి...

తిరుపతి, మే 18 : ఆధ్యాత్మిక నగరమైన తిరుపతి ని గంజాయి డ్రగ్స్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని జనసేన పార్టీ తిరుపతి నగర అధ్యక్షులు రాజారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం బైరాగి పట్టణంలోని తన కార్యాలయంలో రాజారెడ్డి మీడియాతో మాట్లాడారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతిలో గంజాయి డ్రగ్స్ బారిన పడి యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ స్వార్థ రాజకీయాలకు గంజాయి కి డ్రగ్స్ కు అలవాటు చేసి వారి చేత చేయరాని పనులు చేయిస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల వైసీపీ తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ భూమన అభినయ రెడ్డి ముఖ్య అనుచరుడు భాను ను గంజాయి కేసులో తిరుపతి ఈస్ట్ పోలీసులు అరెస్టు చేసిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. తిరుపతిలో గంజాయి డ్రగ్స్ ను ప్రోత్సహిస్తున్నది వైసిపి నాయకులేనని, యువత తమ బంగారు భవిష్యత్తును అర్ధాంతరంగా ముగిసిపోయేలా చేస్తున్నారని చెప్పారు. తిరుపతి నగరంలో యువత విద్యార్థులను గంజాయి డ్రగ్స్ బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు. జనసేన పార్టీ అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇప్పటికే గంజాయి డ్రగ్స్ ను రాష్ట్రం నుండి తరిమి వేయాలని కంకణం కట్టుకున్నారని చెప్పారు. ఆయన ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జన సైనికులు వీర మహిళలు గంజాయి ని లేకుండా చేసేందుకు శ్రీకారం చుట్టారన్నారు. తిరుపతిలో గంజాయి మత్తులో యువత ఏమి చేస్తున్నారు తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. గంజాయి డ్రగ్స్ ను ప్రోత్సహిస్తున్న వారు ఎంతటి వారైనా పోలీసులు కఠినంగా శిక్షించి కేసులు నమోదు చేయాలన్నారు. ఇప్పటికే జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ యంత్రాంగం డ్రగ్స్ ను నివారించేందుకు ప్రత్యేక టీమ్లను ఏర్పాటు చేశారన్నారు. ఏది ఏమైనా పార్టీలకతీతంగా అందరూ ఏకమై ప్రజాసంఘాలతో పాటు ముందుకు వచ్చి తిరుపతి నగరంలో గంజాయి డ్రగ్స్ ను లేకుండా తరిమి వేయాలన్నారు. గంజాయి డ్రగ్స్ ను ప్రోత్సహిస్తున్న రాజకీయ నాయకులు ఎవరైనా సరే అటువంటివారిని తిరుపతి నగరం నుంచి వెలివేయాలని జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజారెడ్డి హెచ్చరించారు.



# శాస్త్రీయ పద్ధతులతోనే అధిక దిగుబడులు

నల్లబెల్లి,మే18(విజన్ ఆంధ్ర): శాస్త్రీయ పద్ధతులతో రైతులు వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించవచ్చని వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త డా.డి.వీరన్న, మండల వ్యవసాయ అధికారి బన్న రజిత రైతులకు సూచించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చరల్ యూనివర్సిటీ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని మేడపల్లి రైతు వేదికలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రైతులకు యూరియా వినియోగం తగ్గింపు, నేల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేకంగా అవగాహన,అవసరం మేరకు మాత్రమే రసాయనాలను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని రక్షించాల్సిన అవసరాన్ని వివరించారు. అలాగే పంటల మార్పిడి విధానం, సమతుల్య ఎరువుల వినియోగం, నీటి ఆదా పద్ధతుల గురించి రైతులకు సవివరంగా తెలియజేశారు. మార్కెట్‌కు అనుగుణంగా పంటల రకాల ఎంపిక చేసి అధిక ఆదాయం పొందే విధానాలపై సూచనలిచ్చారు. సేంద్రీయ వ్యవసాయం వైపు రైతులు ఆలోచించాలని, అలాగే చీడపీడలను సమగ్ర పద్ధతుల ద్వారా నివారించడమెలాగో వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సమ్మయ్య, వ్యవసాయ కళాశాల విద్యార్థులు హర్షిత,రూప, వ్యవసాయ విస్తరణ అధికారి మహేందర్, రైతులు పాల్గొన్నారు.





## 8వ రోజుకు విజయవంతంగా సమ్మర్ క్యాంప్

### – గ్రీనరీ అవసరంపై విద్యార్థులకు అవగాహన

చౌటకూర్ మే 18 ( విజన్ ఆంధ్ర) మండలంలోని పరిధిలోని శివంపేట్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ విజయవంతంగా ఎనిమిదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎన్జీసీ కోఆర్డినేటర్ మాధవరెడ్డి పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పాఠశాల పరిసరాల పరిశుభ్రత, గ్రీనరీ ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణ అవసరంపై ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు. మొక్కలు నాటడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించాలని, ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడే బాధ్యత తీసుకోవాలని సూచించారు. మాధవరెడ్డి మాట్లాడిన అంశాలను విద్యార్థులు శ్రద్ధగా విని స్పందించారు. సమ్మర్ క్యాంప్‌లో నిర్వహిస్తున్న కార్యక్రమాలు విద్యార్థులలో సామాజిక బాధ్యతను పెంపొందిస్తున్నాయని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేదశ్రీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ భాషలపై ఆసక్తి పెంపొందించే "భారతీయ భాషా సమ్మర్ క్యాంప్"కు విద్యార్థుల నుంచి విశేష స్పందన

### - పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీ మునీష్ మీనా

కడప, మే18(విజన్ ఆంధ్ర): భారతీయ భాషలు, సంస్కృతి, వారసత్వ పరిరక్షణ లక్ష్యంగా నిర్వహిస్తున్న "భారతీయ భాషా సమ్మర్ క్యాంప్--2026" కార్యక్రమం సోమవారం కడపలోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో ఘనంగా ప్రారంభమైనట్లు విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీ మునీష్ మీనా తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"ఒక భాష మరింత నేర్చుకుంటే ఒక హృదయం మరింత దగ్గరవుతుంది" అనే భావనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రత్యేక శిబిరంలో 3వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులు పాల్గొంటున్నారని చెప్పారు. ఈ నెల 18 నుంచి 24 వరకు జరిగే ఈ క్యాంప్‌లో మలయాళ భాషను విద్యార్థులకు సరదాగా, సృజనాత్మకంగా బోధిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతిరోజూ అభివాదాలు, సంభాషణలు, సంగీతం, నృత్యం, సాంస్కృతిక కార్యక్రమాలు, స్థానిక వంటకాల పరిచయం, చరిత్ర--భూగోళ శాస్త్ర అంశాలు వంటి విభిన్న కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు.

మొదటి రోజు కార్యక్రమంలో మొత్తం 30 మంది విద్యార్థులు పాల్గొని విశేష ఆసక్తి కనబరిచారు. విద్యార్థులకు మలయాళ భాషలో ప్రాథమిక అభివాదాలు, అక్షరాలు, సంఖ్యలు, సాధారణ పదాలను పరిచయం



చేశారు. "నమస్కారం", "ధన్యవాదాలు" వంటి పదాలను మలయాళంలో పలకడం ఉపాధ్యాయులు నేర్పించారు. ఆటలు, సరదా కార్యకలాపాల ద్వారా నిర్వహించిన బోధనలో విద్యార్థులు చురుకుగా పాల్గొని కొత్త భాష నేర్చుకోవడంలో ఆనందాన్ని వ్యక్తం చేశారు. భాషల అధ్యయనం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సంభాషణ నైపుణ్యాలు, సృజనాత్మకత పెంపొందడంతో పాటు "ఏక్ భారత్--శ్రేష్ఠ భారత్" భావన మరింత బలపడుతుందని ప్రిన్సిపాల్ అన్నారు. వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఈ శిబిరంలో చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపుకు నిరసనగా ఆర్డీవో కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించిన వైసిపి పార్టీ నేతలు

కడప, మే,18 (విజన్ ఆంధ్ర) పెట్రోలు, డీజిల్ ధరల పెంపునకు నిరసనగా వైయస్సార్ సీపీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు నేడు సోమవారం ఉదయం కడప ఆర్డీవో కార్యాలయం దగ్గర వైసిపి నాయకులు కె సురేష్ బాబు, మాజీ ఎమ్మెల్యే అంజాద్ బాషా, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వైసీపీ నాయకులు సురేష్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీని తుంగలో తొక్కి నేడు రాష్ట్రంలో పెట్రోల్ డీజిల్ రేట్లు అమాంట్ అయినా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆయన తీవ్రంగా ఆరోపించారు అనంతరం మాజీ ఎమ్మెల్యే అంజాద్ బాషా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నిత్యవసర వస్తువులు పెంచడంతో అల్లాడిపోతున్న ప్రజలు. ఇప్పుడు తిరిగి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి ప్రజలపై అధిక భారం మోపుతున్నారని ఆయన మండిపడ్డారు అనంతరం ఆర్డిఓ కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో కడప నగర మేయర్ పాక సురేష్, వైసిపి మహిళా జిల్లా అధ్యక్షురాలు టిపి వెంకటసుబ్బమ్మ, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్చార్జిలు, అనుబంధ సంఘ నాయకులు, పార్టీ అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు




# రాజంపేట డివిజన్ క్యాడర్లతో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్వీ ప్రవీణ్ కుమార్ సమీక్ష సమావేశం

రాజంపేట, మే18 (విజన్ ఆంధ్ర)కడప జిల్లా రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో రాజంపేట డివిజన్ ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్వీ ప్రవీణ్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇటీవల రాజంపేట, సుండుపల్లి, నందనూరు, వీరబల్లి మండలాలు కడప జిల్లాలో చేర్చబడిన నేపథ్యంలో, ఆయా మండలాల ప్రకృతి వ్యవసాయ సిబ్బందిని అధికారికంగా జిల్లా పరిధిలోకి చేర్చుకుని వారితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్వీ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత ఎల్‌నినో ప్రభావం కారణంగా రైతులకు అందించాల్సిన శిక్షణా కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తెలిపారు. వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రత్యేకంగా 365 రోజుల పాటు భూమి కప్పబడి ఉండే విధంగా వివిధ పంటలను సాగు చేయాలని సూచించారు. అలాగే ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ విధానాన్ని ప్రోత్సహిస్తూ, విత్తనాలను విత్తన గుళికలుగా మార్చి విత్తడం ద్వారా మొలక శాతం మెరుగుపడటంతో పాటు తక్కువ నీటి పరిస్థితుల్లో కూడా పంటలు బాగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని వివరించారు. రైతులకు అవసరమైన ఘన జీవామృతం, సీడ్ కిట్లు, పంటలకు సంబంధించిన పురుగులు మరియు తెగుళ్ల నివారణ ద్రావణాలు బయో రిసోర్స్ సెంటర్లలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు అవసరమైన ప్రకృతి వ్యవసాయ సేవలు సమయానికి అందించడంలో సిబ్బంది చురుకుగా వ్యవహరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మండల స్థాయి ప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రగతి ప్రణాళికలో భాగంగా హుస్నాబాద్ లో క్రీడా వారోత్సవాలు

### 2 కే రన్ ని జెండా ఊపి ప్రారంభించిన ఎంఈఓ బండారి మనీలా

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 18: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో ప్రజా పాలన,ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం రోజున క్రీడా వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 2కె రన్ మారథన్ రన్ ని మండల విద్యాధికారి బండారి మనీలా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎంఈవో మాట్లాడుతూ మే 18 నుంచి మే 23 తేదీ వరకు క్రీడావారోత్సవం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత క్రీడల అభివృద్ధి మరియు ఫిజికల్ లిటరసీలో భాగంగా యువతకు అవగాహన కల్పించడం కోసం 2కె మారథాన్ రన్ ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర హుస్నాబాద్ నుండి మినీ స్టేడియం హుస్నాబాద్ వరకు రన్ నిర్వహించినారు. పీఎంశ్రీ బాలికల పాఠశాలలో క్రీడాకారులకు యోగ మెడిటేషన్ మరియు యోగ ఆసనాలను పిడి ఆర్ శ్రీనివాస్ సాధన చేయించారు. ఈ కార్యక్రమంలో



ప్రధానోపాధ్యాయులు కె వాసుదేవరెడ్డి,మహేందర్, పిడి సత్యనారాయణ రెడ్డి,పిడి శ్రీనివాస్, బాడ్మింటన్ కోచ్ దిలీప్ ఠాకూర్,కబడ్డీ కోచ్ కృష్ణ, ఉపాధ్యాయులు రవి సీనియర్ క్రీడాకారులు రిశ్వంత్ మరియు పిడి ఆర్ శ్రీనివాస్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ నాలి వ్యవస్థకు మోక్షం



మహాదేవపూర్ మే 18 (విజన్ ఆంధ్ర) జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వర గ్రామంలోని డ్రైనేజీ (నాలీలు) కాలువల వ్యవస్థకు మోక్షం లభించిందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు డ్రైనేజ్ నాలీలో మట్టిని తొలగించడానికి గ్రామస్తులు స్థానికులు మొరపెట్టుకున్న మోక్షం లభించలేదు కానీ శ్రీ కాళేశ్వరంలో రానున్న శ్రీ సరస్వతి పుష్కరాల అభివృద్ధి పనుల్లో భాగంగా డ్రైనేజీ నాలీలకు మోక్షం లభించిందని స్థానికులు ఆరోపిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు

# విద్యారంగ సేవలకు గుర్తింపుగా సోలిపురం ప్రతాపరెడ్డికి గౌరవ డాక్టరేట్

చేవెళ్ల, మే 18 (విజన్ ఆంధ్ర): విద్యారంగంలో నేను చేస్తున్న సేవలకు లభించిన ఈ గౌరవం నా కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులందరికీ అంకితం అని చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని కందవాడ వార్డుకు చెందిన సోలిపురం ప్రతాపరెడ్డి అన్నారు. బాలాపూర్ చైతన్య విద్యా సంస్థల డైరెక్టర్‌గా ఉన్న ఆయనకు విద్యారంగంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా విద్యాశాస్త్రంలో గౌరవ డాక్టరేట్ లభించింది. సోమవారం ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఆదివారం చెన్నైలోని భారతీయ విద్యా భవన్‌లో యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ నిర్వహించిన స్నాతకోత్సవంలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. 18 సంవత్సరాలుగా విద్యారంగంలో కొనసాగుతూ అనేక మంది విద్యార్థులకు ఉచిత విద్య అందించడం, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడం వంటి సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని అందజేశారు. ఉపకులపతి ప్రొఫెసర్ అమృతవల్లి, వ్యవస్థాపకులు



వెంకటేష్, నరసింహ గౌడ్, రష్యా, థాయ్‌లాండ్, శ్రీలంక రాయబారులు, చెన్నై పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ఆయన పురస్కారాన్ని స్వీకరించారు. యూనివర్సిటీ యాజమాన్యానికి ప్రతాపరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## నిత్యం ప్రజలతో మమేకమైన కౌన్సిలర్ బొంతల నర్సింగరావు

భువనగిరి మే 18(విజన్ ఆంధ్ర): నిత్యం వార్డు ప్రజలతో వార్డులో కలియ తిరుగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మరియు మౌలిక వసతులను అడిగి తెలుసుకుని అధికారులతో సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతున్న కౌన్సిలర్ బొంతల నర్సింగరావు. మున్సిపాలిటీ ఎన్నికలు అయిపోయిన అనంతరం ప్రతిరోజు తన వార్డులో ప్రజా సమస్యలపై స్పందిస్తూ భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ సహకారంతో సమస్యలను స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకుంటూ ప్రజల మండలాలను అందుకుంటున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు కృష్ణ వాటర్ పైప్ లైన్ ను ఇటీవల ఏర్పాటు చేసి ట్యాంకులతో నీటి సరఫరాను పరిశీలించినారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బొంతల నర్సింగరావు మాట్లాడుతూ ప్రజా సమస్యల కోసం తన వార్డులో నిత్యం పర్యటనలు చేస్తూ ఉన్నానని, ఇలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. వార్డు అభివృద్ధి తన ధ్యాయమని తెలిపారు.

## నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి: రవికుమార్

చేవెళ్ల, మే 18 (విజన్ ఆంధ్ర): నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ రవికుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన చేవెళ్లలో 'విజన్ ఆంధ్ర'తో మాట్లాడుతూ... అధికారంలోకి రాకముందు ప్రతి సంవత్సరం రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రూ.3 లక్షల వరకు సబ్సిడీతో ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేయకపోవడం, బడ్జెట్‌లో యువతకు ఆర్థిక సహాయం అంశాన్ని ప్రస్తావించకపోవడం నిరాశ కలిగించిందన్నారు. ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసేలా వెంటనే ఉద్యోగ క్యాలెండర్ ప్రకటించాలని కోరారు. రాజీవ్ యువ వికాసం పథకాన్ని పారదర్శకంగా అమలు చేసి అర్హులైన యువతకు సబ్సిడీతో సహాయం అందించాలన్నారు. నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆటలాడకుండా తెలంగాణ యువత ఆశలను నెరవేర్చేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## ఈజీఎస్ పనులను పరిశీలించిన ఎంపీడీవో

### - కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

పెద్ద శంకరంపేట్: మే 18: విజన్ ఆంధ్ర: పెద్ద శంకరంపేట్ మండలంలోని శంకరంపేట్ గ్రామంలో సోమవారం ఎంపీడీవో క్రాంతి కుమార్, సర్పంచ్ జంగం రేణుక శ్రీనివాస్‌తో కలిసి ఈజీఎస్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి, కార్మికుల హాజరు, పని ప్రదేశంలో కార్మికులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు.వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పని చేస్తున్న కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అలాగే పని ప్రదేశంలో తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స వంటి అవసరమైన అన్ని సౌకర్యాలుకల్పించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవో వెంకట రాములు, టీఏ మోహన్, ఎఫ్‌ఏ రమేష్, అంగన్వాడి ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# నిజాంపేట్ సర్కిల్, సిఎంసి కార్యాలయం ముట్టడి!

### - రోడ్డెక్కిన 'సిఐటియు' కార్మిక లోకం..
### నిలిచిన ఈఎస్ఐ, పీఎఫ్ బకాయిలు
### - డిమాండ్లు పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్త ఆందోళన: డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం

నిజాంపేట్, మే 18 (విజన్ ఆంధ్ర): నగర శుభ్రత కోసం అహర్నిశలూ శ్రమిస్తున్న మున్సిపల్ కార్మికుల పట్ల ప్రభుత్వం, అధికారులు అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా సోమవారం నిజాంపేట్ సర్కిల్ కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్ (జఋఖ) ఆధ్వర్యంలో కార్మికులు భారీ ఎత్తున తరలివచ్చి కార్యాలయాన్ని ముట్టడించారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అనంతరం సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

పని ఒత్తిడిపై ఉన్న శ్రద్ధ.. కార్మికుల బతుకులపై ఏది?: రాథోడ్ సంతోష్

ఈ సందర్భంగా సిఐటియు నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షుడు రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ.. అధికారులు, ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను బానిసలుగా చూస్తున్నాయని మండిపడ్డారు. "రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నగరాన్ని శుభ్రంగా ఉంచాలని అధికారుల ద్వారా కార్మికులపై ఏ రకమైన ఒత్తిడి తెస్తున్నారో.. అదే శ్రద్ధతో వారి జీవితాలను బాగుచేయడానికి ఉద్యోగాలను వెంటనే క్రమబద్ధీకరించాలి" అని డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీ (+నవీజ) పరిధిలో చెల్లిస్తున్న విధంగానే





ఇక్కడి కార్మికులకు కూడా 'సమాన పనికి సమాన వేతనం' కింద కనీస వేతనం రూ. 26,000/- చెల్లించాలని ఆయన స్పష్టం చేశారు. మున్సిపాలిటీల నుండి కార్పొరేషన్‌గా మారితే తమ బతుకులు మారుతాయని ఆశించిన కార్మికులకు నిరాశే ఎదురైందని ఆవేదన వ్యక్తం చేశారు.

కార్మిక సంఘం ప్రధాన డిమాండ్లు :

ఈఎస్ఐ, పీఎఫ్ బకాయిలు: గత ఆరు నెలలుగా కార్మికులకు సంబంధించిన జుжх, ఖాళీ సొమ్మును ప్రభుత్వం, అధికారులు పెండింగ్‌లో పెట్టడం దుర్మార్గం. అనారోగ్య పాలవుతున్న కార్మికులు వైద్య సహాయం అందక ఇబ్బందులు పడుతున్నారు. ఈ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి. సకాలంలో జీతాలు:ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే మున్సిపల్ కార్మికులకు కూడా ప్రతి నెలా మొదటి వారంలోనే జీతాలను నేరుగా బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలి.

పని దినాలు, సెలవులు:ప్రభుత్వ నిబంధనల ప్రకారం మున్సిపల్, వాటర్ వర్క్స్ కార్మికులకు ఆదివారాలు, పండుగ సెలవులు ఇవ్వాలి. రోజుకు 8 గంటల పని దినాన్ని ఖచ్చితంగా అమలు చేయాలి.

బయోమెట్రిక్ హాజరు: పని ప్రదేశాల వద్దనే రోజుకు ఒక్కసారి మాత్రమే బయోమెట్రిక్ హాజరు తీసుకునేలా సాఫ్ట్‌వేర్‌లో తగిన మార్పులు చేయాలి.

భద్రత – బీమా సౌకర్యం: విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ. 25 లక్షల బీమా సౌకర్యం కల్పించాలి. మరణించిన కార్మికుని దహన సంస్కారాల నిమిత్తం రూ. 30,000/- తక్షణ సహాయం అందించాలి.

పదవీ విరమణ ప్రయోజనాలు:

వయస్సు పైబడిన కార్మికులను తొలగించినప్పుడు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. వారసులు ఉంటే రూ. 10 లక్షలు, వారసులు లేని వారికి రూ. 15 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ అందించాలి.

పదోన్నతులు: సైబరాబాద్ కార్పొరేషన్ల పరిధిలోని ఎస్.ఎఫ్.ఎ (జాఫీూ)లకు, జవాన్లకు, వర్క్ ఇన్‌స్పెక్టర్లకు అర్హతను బట్టి ప్రమోషన్లు కల్పించాలి.ఇంటి స్థలాలు:ఇల్లు లేని ప్రతి మున్సిపల్ కార్మికుడికి ప్రాధాన్యత క్రమంలో డబుల్ బెడ్ రూమ్ లేదా ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలి.

స్పందించకుంటే ఆందోళనలు ఉధృతం!

కనీసం ఈఎస్ఐ, పీఎఫ్ కట్టడానికి కూడా నిధులు లేనట్లు అధికారులు ప్రవర్తించడం సిగ్గుచేటని సిఐటియు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో మున్సిపల్ కార్మికులందరినీ ఏకం చేసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు నిజాంపేట్ సర్కిల్ మున్సిపల్ కార్యదర్శి పి. పెంటయ్య, ముఖ్య నాయకులు బాలపీర్, మదిలేటి, చెన్నయ్య, అంజి, బాలస్వామి, నాగలక్ష్మి, మనీ, బుజ్జమ్మ, మధు, రాములు, నరసింహ, పెద్ద సంఖ్యలో మున్సిపల్ కార్మికులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తహసిల్దార్ ఎస్సై లకు వినతి పత్రం అందజేత

బోనకల్, మే 18 (విజన్ ఆంధ్ర) ఈనెల 20 న దేశవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్ నిర్వహిస్తున్న సందర్భంగా బోనకల్ తహసీల్దార్ మద్దెల రమాదేవి,ఎస్సై పొదిలి వెంకన్న, సోమవారం బోనకల్ మండలమెడికల్ షాపుల యజమానులు వినతిపత్రం సమర్పించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇ-ఫార్మసీల అక్రమ నిర్వహణ మరియు 28.08.2018 నాటి జి ఎస్ ఆర్ 817ఇ నోటిఫికేషన్ ఉపసంహరణ,

పెద్ద కార్పొరేట్ల ద్వారా దోపిడీ ధరల నిర్ణయంఅక్రమ ఈ-ఫార్మసీల అనియంత్రిత పెరుగుదల మరియు పెద్ద కార్పొరేట్ సంస్థల దోపిడీ ధరల విధానం, స్థిరపడిన ఔషధ పంపిణీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ పరిణామాలు చిన్న మరియు మధ్య తరహా కెమిస్ట్‌ల మనుగడకే కాకుండా, ప్రజారోగ్యానికి కూడా తీవ్రమైన ప్రమాదాలను కలిగిస్తున్నాయన్నారు.ఇదే విషయం పై ఈనెల 20 న దేశ వ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో మెడికల్ షాపు ల అధ్యక్షులు గమిడి సైదులు, శ్రీ సాయి మెడికల్ స్టోర్స్ రావినూతల, ట్రెజరర్ సుగ్గల వెంకట వీర బ్రహ్మాంజనేయులు, లక్ష్మీ వెంకటేశ్వర, మెడికల్ స్టోర్స్ బోనకల్,మండల యూనిట్ సభ్యులు గమిడి కొండలు, శ్రీ వెంకటేశ్వర మెడికల్ స్టోర్స్ రావినూతల, వెంకటేశ్వర రావు ,శ్రీ వెంకట సాయి, మెడికల్ స్టోర్స్ జానకీపురం, షేక్ ఖాసీం సుల్తాన్ మెడికల్ స్టోర్స్ తదితరులు పాల్గొన్నారు.

## లోడింగ్ కార్మికులకు శాశ్వత ఉద్యోగాలు కల్పించాలి

బెల్లంపల్లి మే 18 విజన్ ఆంధ్ర : కాసిపేట మండలం దేవపూర్ గ్రామం పరిధిలోని దేవాపూర్ ఒరియెంట్/అదాని సిమెంట్ ప్లాంట్‌లో పనిచేస్తున్న లోడింగ్ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలని ఒరియెంట్ సిమెంట్ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు కోరారు. యూనియన్ అధ్యక్షుడు కొక్కిరాల సత్యపాల్ రావు ఆధ్వర్యంలో కార్మిక ప్రతినిధులు యాజమాన్యంతో పాటు కార్మిక శాఖ అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. లోడింగ్ విభాగంలో కార్మికులు ఎన్నో ఏళ్లుగా నిరంతర సేవలు అందిస్తున్నప్పటికీ కాంట్రాక్ట్ కార్మికులుగానే కొనసాగించడం అన్యాయమని నాయకులు పేర్కొన్నారు. శాశ్వత స్వభావం కలిగిన పనులను కాంట్రాక్ట్ విధానంలో కొనసాగించడం కార్మిక చట్టాలకు విరుద్ధమన్నారు.

వృత్తి భద్రత, ఆరోగ్య పని పరిస్థితుల నియమావళి--2020, కాంట్రాక్ట్ కార్మికుల నియంత్రణ, రద్దు చట్టం--1970 ప్రకారం లోడింగ్ పనిని నిరంతర పనిగా గుర్తించి కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా నియమించాలని డిమాండ్ చేశారు.

ఇప్పటికే దేవాపూర్ యాజమాన్యంతో పాటు మంచిర్యాల, రామగుండం కార్మిక శాఖ కార్యాలయాలకు వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. తాజాగా ఆదిలాబాద్ ఉప కార్మిక కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించగా సమస్యను చట్టపరంగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు యూనియన్ నాయకులు వెల్లడించారు.



### రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా అధికారులపై

# కఠిన చర్యలు తప్పవు

### - ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

భువనగిరి మే18(విజన్ ఆంధ్ర) : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రజలపై పెరుగుతున్న ఇంధన భారం, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పాదాల వద్ద నుంచి కొలనుపాక సోమేశ్వర ఆలయం వరకు సుమారు 27 కిలోమీటర్ల మేర సైకిల్ యాత్ర నిర్వహించారు. ఈ సైకిల్ యాత్రలో భాగంగా యాదగిరిపల్లి, వంగపల్లి, రామాజీపేట, పెద్ద కందుకూరు, చిన్న కందుకూరు, బాహుపేట, తదితర గ్రామాల మీదుగా ప్రయాణిస్తూ ఆలేరు మార్కెట్ యార్డు,కొలనుపాక సహా మొత్తం తొమ్మిది ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. రైతులతో నేరుగా మాట్లాడి ధాన్యం కొనుగోలు పరిస్థితులు, రవాణా సమస్యలు, హమాలీల కొరత, లారీల అందుబాటు వంటి అంశాలపై ఆరా తీశారు.

కొన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తరలింపులో జాప్యం ఉన్నట్లు గుర్తించిన ఎమ్మెల్యే వెంటనే జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వెంటనే తొమ్మిది కొనుగోలు కేంద్రాలకు లారీలు సమకూర్చి ధాన్యం రవాణా ప్రక్రియను వేగవంతం చేశారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



తెలిపారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులు పండించిన ధాన్యం కొనుగోలులో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా పని చేయాలని సూచించారు. రైతుల సమస్యల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అలాగే కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని అన్నారు. పెరుగుతున్న ఇంధన ధరల వల్ల రైతులు, కార్మికులు, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దీనికి నిరసనగా వచ్చే నెల రోజుల పాటు ఆలేరు నియోజకవర్గ పర్యటనల్లో అధికార వాహనం, ఎస్కార్ట్ వాహనాలను వినియోగించకుండా కేవలం ఎలక్ట్రిక్ స్కూటీల ద్వారానే ప్రజల మధ్య తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకుంటానని ఎమ్మెల్యే వెల్లడించారు.

## నిజమైన అర్హులకు ఇళ్లు ఇవ్వాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన బెద్దల సౌజన్య



బెల్లంపల్లి , మే 18 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మున్సిపాలిటీ 3వ వార్డు పరిధిలోని అంబేద్కర్ నగర్, రవీంద్రనగర్ ప్రాంతాల నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ 3వ వార్డు కౌన్సిలర్ బెద్దల సౌజన్య

జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు.

మంచిర్యాల జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, వార్డులో అనేక పేద కుటుంబాలు గత ఎన్నో సంవత్సరాలుగా రేకుల షెడ్లు, గుడిసెల్లోనే జీవిస్తున్నాయని తెలిపారు. గతంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో 3వ వార్డుకు ఒక్క ఇల్లు కూడా రాలేదని. పలు సార్లు సర్వేలు నిర్వహించి గ్రామసభల్లో పేర్లు నమోదు చేసినప్పటికీ ఇప్పటి వరకు అర్హులకు ఇళ్లు మంజూరు కాలేదని పేర్కొన్నారు. రెండో విడతలో అయినా నిజమైన అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల వివరాలు, అప్లికేషన్ నంబర్లు, ఫోన్ నంబర్లతో కూడిన అర్హుల జాబితాను అధికారులకు అందజేశారు. స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కౌన్సిలర్ బెద్దల సౌజన్య, నాయకులు విజయ్ పేర్కొన్నారు..

## ఎస్ఎస్సి టాపర్లకు కలెక్టర్ కుమార్ దీపక్ అభినందనలు

### –ఒక్కో విద్యార్థికి పదివేల నగదు, షీల్డ్ ప్రధానం

జన్నారం, మే 18 (విజన్ ఆంధ్ర) : ఎస్ ఎస్సి టాపర్లను కలెక్టర్ కుమార్ దీపక్ అభినందించి పది వేల నగదు బహుమతి తోపాటు సర్టిఫికెట్, షీల్డ్ ప్రధానం చేశారు. 2025- 26 సంవత్సర పదవ తర గతి పరీక్ష ఫలితాల్లో జన్నారం మండలంలోని కిష్ట పూర్ గ్రామంలో వున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలకు చెందిన లశెట్టి శ్వేత 582 మార్కులు సాధిం చి జిల్లా టాపర్ గా అదేవిధంగా కట్ల సాకేత 577



మార్కులు సాధించి జిల్లా రెండో స్థానంలో నిలిచిం ది. ఈ సందర్భంగా ఆదివారంరోజున మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన విద్యా వారోత్సవాలు ముగింపు సమావేశంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీప క్ ఆ విద్యార్థులను అభినందించి ఒక్కొక్క విద్యార్థి నికి 10 వేల నగదు పురస్కారం తోపాటు సర్టిఫికె ట్, షీల్డ్ ప్రధానం చేసి విద్యార్థులను సత్కరించారు . ఈ కార్యక్రమంలో డీఈఓ యాదయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న, కిష్టపూర్ గ్రా మ సర్పంచ్ వాసాల నరేష్, మండల విద్యాధికారి విజయ్ కుమార్, పాఠశాల ఎపిపి చైర్మన్ మంగ, ఉపసర్పంచ్ దేవపాల, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మా గోడు పట్టించుకోరా... గోపాల మిత్రుల ఆవేదన

ముధోల్: మే 18:విజన్ ఆంధ్ర : పశు సంరక్షణలో గోపాల మిత్రుల పాత్ర ఎంతో కీలకమైందని గత 3 నెలలుగా జీతాలు అందక వీరి పరిస్థితి దయనీయంగా మారింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పశు సంపద ప్రధాన భూమిక. రైతన్నది ప్రాణప్రదంగా పెంచుకునే మూగజీవాలకు ఏ చిన్న ఆపద వచ్చిన అర్ధరాత్రి అని కూడా చూడకుండా వైద్య సేవలు అందించే గోపాల మిత్రలు నేడు ఆకలి కేకలతో అలమటిస్తున్నారు. గత 3 నెలలుగా వీరికి అందాల్సిన వేతనాలు నిలిచిపోవడంతో కుటుంబం ధారణ భారమై తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పశుగ్రాసం నుంచి పశువైద్యం వరకు రైతులకు వెన్నంటి ఉండే వారి జీవితాలు మాత్రం చీకట్లో అలముకుంటున్నాయి. గోపాల మిత్రులు పొందుతున్న జీతాలు అరకొరగానే ఉండగా అది కూడా సక్రమంగా అందకపోవడం పై సర్వత్ర ఆందోళన వ్యక్తం అవుతుంది.

– మూడు నెలలుగా అందని వేతనాలు

నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో గోపాలమిత్ర రాత్రనక, పగలనకా సేవలు అందిస్తున్నారు. అయినప్పటికీ 3నెలల నుండి జీతాలు అందక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి నెలకు రూ.11050 వేతనాన్ని ప్రభుత్వం చెల్లిస్తుంది. పెరిగిన నిత్యవసర ధరల దృశ్య తక్కువ జీతాలకు కుటుంబాన్ని నెట్టుకు రావడం కొత్తిమీర సామల మారింది. ఉదయం సూర్యోదయం కాకముందే క్షేత్రస్థాయిలోకి వెళ్లి వీరు. రాత్రి పెద్దయ్యే వరకు రైతుల అవసరాల నిమిత్తం అందుబాటులో అంటున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా వేలాది మూగజీవాల ఆరోగ్యంలో కీలకం గోపాలమిత్ర పాత్రయే.

ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు

ప్రభుత్వం తమను ఆదుకోవాలని గోపాల మిత్రల వేడుకుంటున్నారు. 3 నెల జీతాలు, ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు నెల నెల జీతాలు అందించే విధంగా చూడాలి. ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనాన్ని పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. గ్రామాల్లో పశుసంపదలో గోపాల మిత్రులు అనుభవాన్ని పరిగణలోనికి తీసుకొని రెగ్యులర్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని కోరారు.

3 నెలలుగా వేతనాలు రాలేదు : శ్రీధర్ (కుంటాల)

నాలుగు నెలలుగా వేతనాలు రావడం లేదు. ఉదయం నుంచి గ్రామాల్లో తిరుగుతూ రైతులకు అందుబాటులో ఉండే మూగజీవాలకు సేవలందిస్తున్నాం. ప్రతినెల వేతనాలు వచ్చే విధంగా చూడాలి వెట్టి చాకిరి చేస్తున్నాం : శివ కుమార్(ముధోల్)

ప్రభుత్వం అందిస్తున్న చాలీచాలని వేతనాలతో వెట్టిచాకిరి చేస్తున్నాం. ఇచ్చే జీతాలు నెల నెల రాకపోతే కుటుంబ పోషణ భారంగా మారింది. ప్రభుత్వం వెంటనే జీతాలు విడుదల చేయాలి

ఉద్యోగ భద్రత కల్పించాలి :గణేష్ (బాసర)

నియోజకవర్గ వ్యాప్తంగా గోపాల మిత్రులు సేవలు చేస్తున్నారు. ఉద్యోగ భద్రత కల్పించి నెల తప్పకుండా వేతనాలు చెల్లించాలి. కృత్రిమ గర్భధారణ చికిత్సకు టార్గెట్ లేకుండా చూడాలి.



## ఆశా కార్యకర్తల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి: వేతనాల పెంపు, పెండింగ్ బిల్లుల విడుదల కోరారు

ముధోల్: మే 18:విజన్ ఆంధ్ర : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఆశ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తుందని నియోజకవర్గ ఆశ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం బైంసా పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు అందించి, రూ.18 ఫిక్స్ వేతనాన్ని అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆశ కార్యకర్తలకు రూ.1500 వెంటనే అమలు చేయాలన్నారు.2021 జూలై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి , ఏరియర్స్ చెల్లించే విధంగా చూడాలన్నారు. 2022 నుండి 2025 వరకు లెప్రసి సర్వే, పల్స్ పోలియో, ఎన్నికల డ్యూటీ ల డబ్బులు ఇప్పటివరకు పెండింగ్లో ఉన్నాయని పేర్కొన్నారు. గతంలో ఆశలు ఇచ్చిన హామీల మేరకు ప్రసూతి సెలవులను కల్పిస్తూ జీ వో ను వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. ప్రభుత్వం ఆశ కార్యకర్తలకు రెస్టు రూములను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలన్నింటిని ఆశ కార్యకర్తలకు అమలు చేయాలని కోరారు. దీంతో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆశ కార్యకర్తలు గ్రామీణ ఆరోగ్య వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. ఆశ కార్యకర్తల డిమాండ్లను పరిష్కరించే విధంగా చూస్తానని ప్రతినెల ఒకటో తేదీ లోపు జీతాలు చెల్లించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమ న్యాయపరమైన డిమాండ్ల సాధనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తాటివార్ రమేష్, మోహన్ యాదవ్, ఆశ కార్యకర్తలు విజయలక్ష్మి, సుజాత,సులోచన,గిరిజ, కమలవతి, మౌనిక,ఇంద్ర మల,శ్రీలత,విజయ తోపాటు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

# త్వరలో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేస్తాం

మార్కెట్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు చేయించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు తెలియజేస్తూ తీర్మానం చేశారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి 12 ఎకరాల 9 గుంటల మార్కెట్ యార్డ్ స్థలాన్ని సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని తాసిల్దార్ నాగరాజును కోరారు. హద్దులు నిర్ణయించిన వెంటనే నిర్మాణం చేపట్టనున్నట్లు రెవెన్యూ అధికారులకు వివరించారు.. మరికొద్ది రోజుల్లో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం చేపడతామని వెల్లడించారు. గోడౌన్ మార్కెట్ ప్రాంగణంలో సిసి ప్లాట్ ఫ్లామ్స్ నిర్మాణంతోపాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని తీర్మానం చేశారు. వైస్ చైర్మన్ బ్రహ్మారెడ్డి, డైరెక్టర్లు తిరుపతిరావు, శ్రీనివాస్, పిల్లమారి రమేష్, సదవలి, రాజయ్య, రాజారాం, రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, ఇర్షాద్, సెక్రెటరీ లా షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ – పెళ్లి – విడాకులు

**మారుతున్న కాలం... మారిపోతున్న బంధాలు... సమాజానికి అద్దం పట్టే కథనాన్ని అందిస్తున్న "విజన్ ఆంధ్ర "...**

కొత్తగూడెం బ్యూరో, మే 18 (విజన్ ఆంధ్ర ) : ప్రేమ...
ఈ రెండు అక్షరాల పదం వెనుక ఎన్నో భావాలు, ఎన్నో కలలు, ఎన్నో జీవితాలు దాగి ఉంటాయి.
ఒకప్పుడు ప్రేమ అంటే త్యాగం, నమ్మకం, జీవితాంతం ఒకరికి ఒకరు అండగా నిలబడే బంధం.
ఇప్పుడు మాత్రం ప్రేమ రూపం మారింది.
సోషల్ మీడియా సందేశాల్లో మొదలై, వీడియో కాల్స్‌లో పెరిగి, కొన్ని రోజుల్లోనే "జీవితాంతం నీతోనే" అనే మాటల వరకు చేరుతోంది.
కానీ అదే ప్రేమ...
పెళ్లి తర్వాత బాధ్యతల మధ్య నలిగిపోతూ, చివరకు కోర్టు గదుల్లో విడాకుల పత్రాలపై ముగుస్తోంది.

?? ప్రేమ... ఒక మధురమైన ఆరంభం

ప్రేమ ఎప్పుడు పుడుతుందో ఎవరికీ తెలియదు.
ఒక చూపులో మొదలవొచ్చు...
ఒక మాటలో పెరగొచ్చు...
ఒక చిన్న శ్రద్ధ జీవితాంతం గుర్తుండే బంధంగా మారొచ్చు.
ఈ తరం ప్రేమలో భావోద్వేగాలు ఎక్కువ.
ఫోన్ కాల్స్, రాత్రంతా చాటింగ్‌లు, చిన్న చిన్న సర్‌ప్రైజ్‌లు, ఫోటోలు, రీల్స్... ఇవన్నీ ప్రేమను మరింత దగ్గర చేస్తున్నాయి.
ప్రేమలో ఉన్నప్పుడు ప్రపంచం చాలా అందంగా కనిపిస్తుంది.
తప్పులు కూడా అందంగానే అనిపిస్తాయి. విడాకులు... నిశ్శబ్దంగా




ముగిసే జీవితాలు ఒకప్పుడు "నువ్వు లేక నేను లేను" అన్న ఇద్దరు మనుషులు... ఇప్పుడు "నీతో ఉండలేను" అంటున్నారు.
కోర్టు గదిలో నిశ్శబ్దంగా జరిగే ఒక సంతకం... ఒక కుటుంబాన్ని విడదీస్తోంది. విడాకులు కేవలం ఇద్దరి మధ్యే కాదు ---
రెండు కుటుంబాల మధ్య దూరం. పిల్లల భవిష్యత్తుపై ప్రభావం.
సమాజంలో మానసిక ఒత్తిడి.
చాలామంది బయటకు ధైర్యంగా కనిపించినా...
లోపల మాత్రం తీవ్రంగా విరిగిపోతున్నారు.

?? ఎక్కువగా నష్టపోతున్నది పిల్లలే

విడాకుల ప్రభావం పెద్దల కంటే పిల్లలపై ఎక్కువగా పడుతోంది.
అమ్మానాన్నల మధ్య గొడవలు చూస్తూ పెరుగుతున్న పిల్లల్లో భయం, ఒంటరితనం పెరుగుతోంది.
"ఎందుకు మా కుటుంబం ఇలా అయింది?" అనే ప్రశ్నకు సమాధానం దొరకక చాలామంది పిల్లలు మానసికంగా కుంగిపోతున్నారు.
సైకాలజిస్టులు చెబుతున్నది ఒక్కటే ---
పిల్లల కోసం అయినా తల్లిదండ్రులు పరస్పరం గౌరవించుకోవాలి.

?? సోషల్ మీడియా ప్రభావం

నేటి కాలంలో సోషల్ మీడియా కూడా బంధాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది.
ఇతరుల జీవితాలు చూసి తమ జీవితాన్ని పోల్చుకోవడం...
అనవసర అనుమానాలు...
ఫేక్ రిలేషన్‌షిప్ అంచనాలు...
ఇవన్నీ సమస్యలకు కారణమవుతున్నాయి.
"ఇన్‌స్టాగ్రామ్‌లో కనిపించే ప్రేమ... నిజజీవితంలో ఉండదు" అని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

– నిపుణులు ఏమంటున్నారు?

సైకాలజిస్టుల అభిప్రాయం ప్రకారం ---
ప్రేమలో పడటం చాలా సులభం.
కానీ ప్రేమను నిలబెట్టుకోవడానికి సహనం, పరస్పర గౌరవం, నమ్మకం అవసరం.
ఫ్యామిలీ కౌన్సిలర్లు చెబుతున్నది –
"గెలవాలని కాదు... కలిసి ఉండాలని ఆలోచించిన జంటలే ఎక్కువకాలం ఆనందంగా జీవిస్తారు."

సమాజానికి ఒక సందేశం

ప్రేమను నిలబెట్టేది ఖరీదైన బహుమతులు కాదు...
అర్థం చేసుకునే మనసు.
పెళ్లి అనేది కేవలం వేడుక కాదు...
జీవితాంతం ఒకరికి ఒకరు అండగా నిలబడే బాధ్యత.
విడాకులు అంటే ఓటమి కాదు...
కానీ ఒక బంధం విఫలమైందనే నిజం మాత్రం ఉంటుంది.
ప్రేమలో పడడం సులభం...
ప్రేమను నిలబెట్టడం కష్టం.
పెళ్లి చేయడం సులభం...
పెళ్లిని నిలబెట్టడం పరిపక్వత.
మనుషులు మారినా...
కాలం మారినా...
నమ్మకం, గౌరవం, సహనం ఉన్న చోట ప్రేమ ఎప్పటికీ చావదు.